RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



28 మార్చ్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:255

# అసెంబ్లీ నియోజకవర్గాలు 153కు పెంచాలి'

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా శాసనసభలో తీర్మానం :సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**మార్చి 27 డీలిమిటేషన్?కు వ్యతిరేకంగా తీర్మానాన్ని సీఎం రేవంత్? రెడ్డి ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్?పై రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకపోవడాన్ని ఈ సభ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. డీలిమిటేషన్? వల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు. ప్రస్తుతం ఉన్న లోక్?సభ నియోజకవర్గాలనే కొనసాగించాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని సూచించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని తెలిపారు.

"ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతోంది. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్లు నిలిపివేశారు. డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు సీఎం డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను వాజపేయి కూడా వ్యతిరేకించారు."

లోక్?సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గుతుంది డీలిమిటేషన్?పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని చెప్పారు. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్?సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్? జరిగితే లోక్?సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని ఆందోళన చెందారు. డీలిమిటేషన్? అనేది దక్షిణాది రాష్ట్రాలను లిమిట్?లో పెట్టడానికే, దీనిపై అందరూ ఒకే మాటపై ఉండాలని సూచించారు.

ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని వివరించారు. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలను పెంచాలని పునర్విభజన చట్టంలో ఉందన్నారు. ఇప్పటివరకు శాసనసభ నియోజకవర్గాలను పెంచలేదన్నారు. జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాలు పెంచుతామని కేంద్రం చెప్పిందని వెల్లడించారు.

36 శాతం కేవలం దక్షిణాది రాష్ట్రాల నుంచే : '2011 జనాభా ప్రకారమే సిక్కి, జమ్ముకశ్మీర్? నియోజకవర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. యూపీ, బిహార్?, మధ్యప్రదేశ్?కు కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటాను ఇస్తోంది. ఆర్థిక ప్రయోజనాలను వదులుకున్నా రాజకీయ ప్రయోజనాలను వదులుకోబోం. డీలిమిటేషన్?పై ఆనాడు వాజపేయి చేసిన తీర్మానానికి బీజేపీ కట్టుబడి ఉందా?' అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాలి

## రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు




రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేయగా,ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

# బల్లులు తిరిగే బాత్రూంలో 16 రోజులు టార్చర్ అనుభవించా.. అసెంబ్లీలో సీఎం రేవంత్ ఎమోషనల్

హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తాను కక్షసాధింపు చర్యలకు పాల్పడే వ్యక్తిని కాదని అన్నారు. తనది అలాంటి స్వభావమే అయితే ఇవాళ పరిస్థితి వేరేలా ఉండేదని చెప్పారు. గతంలో తనను ఎంతో ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 16 రోజుల పాటు జైలులో పెట్టారు. బల్లులు తిరిగే బాత్రూంలో బంధించారు. కూతురి పెళ్లికి కూడా రానీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు.. ఢిల్లీ నుంచి లాయర్లను తీసుకొచ్చారని ఎమోషనల్ అయ్యారు. సొంత పార్టీ ఆఫీస్లో, సొంత పార్టీ నేతలతోనూ తనను తిట్టించారని అన్నారు. రివేంజ్ తీసుకోవాలనుకుంటే ఎంతో సమయం పట్టదని.. వాటి మీద నేను దృష్టి పెట్టుంటే ఇవాళ వాళ్లంతా జైలులో ఉండేవారని అన్నారు. నన్ను వేధించిన వారిని ఆ దేవుడే ఆస్పత్రి పాలు చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. కానీ తాము అలా చేయడం లేదు.. అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు అంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రైతుభరోసా ఇచ్చాం, రుణమాఫీ చేశాం, 57 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం, మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చాం... ఇలా చెప్పుకుంటే పోతే ఏడాదిన్నలోనే అనేక పనులు చేశామని అన్నారు. బీఆర్ఎస్ నేతల మాదిరి దోచుకో.. దాచుకో అనేది తమ సిద్ధాంతం కాదని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని రైతులను కేసీఆర్ అనేక రకాలుగా వేధించారు.. ఆయన ఫామ్ హౌజ్లో మాత్రం వరి పండించారని అన్నారు..

# జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**మార్చి 27 జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్?లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# అవయవదానం అనేది గొప్ప మానవీయ చర్య

## సభ్యులు ముందుకు వస్తేనే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దాం అవయవదానంపై తొలి సంతకం తానే చేస్తానని స్పష్టం చేసిన కెటిఆర్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27**: ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముందుకు వచ్చారు. అవయవదానం బిల్లుపై చర్చ సందర్భంగా తాను అవయవదానానికి సిద్ధంగా ఉన్నట్ల కెటిఆర్ ప్రకటన చేశారు. మన ప్రజాప్రతినిధులమని, అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తీసుకరావాలని సూచించారు. సభ్యులు ముందుకు వస్తేనే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామని, అవయవదానంపై తొలి సంతకం తానే చేస్తానని కెటిఆర్ స్పష్టం చేశారు. అవయవదానం అనేది గొప్ప మానవీయ చర్య అని, అవయవదానం మరింత మందికి జీవితాన్ని ఇస్తుందన్నారు.

# వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి.

## అసెంబ్లీలో గళం విప్పిన ఆది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున తెలంగాణ శాసనసభ చివరి రోజుసమావేశాలలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో తన గళం విప్పారు. వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాలలో ప్రభుత్వ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేములవాడ నియోజకవర్గం లో కొత్తగా ఏర్పడిన మండలాలలో తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం అవసరమని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు వీటికి నిధులు కేటాయించాలని ఆయన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.

వేములవాడలో పోలీస్ శాఖ బలోపేతానికి నిధులు కేటాయించాలి.

దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డిఎస్పి కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్లో అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆది శ్రీనివాస్ సూచించారు.

అంతేకాకుండా మహిళా భద్రతను పెంపొందించేందుకు వేములవాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. అలాగే వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి.

వేములవాడ నియోజకవర్గం లో రోడ్ల విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించిన ఆయన, మోహన్ రావు పేట నుండి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తంగ్డియాలనుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మాంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.

వేములవాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.

# తెలంగాణలో సగం సగం రుణమాఫీ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు -

## రాజ్యసభలో నిర్మల సీతారామన్



న్యూఢిల్లీ తెలంగాణలో సగం సం రుణమాఫీ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. గురువారం నాడు ఆమె రాజ్య సభలో మాట్లాడుతూ తెలంగాణలో సగం మంది రైతులకు రుణమాఫీ కాకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అయిందని చెప్పింది. దీనివల్ల బ్యాంకులు అందరినీ పరిగణనలోకి తీసుకొని వన్ టైం సెటిల్మెంట్ కింద రుణాలను రద్దు చేస్తుంది. ఆ తర్వాత కొత్తవి తీసుకోవడానికి రైతులకు అర్హత ఉండదు. దీంతో రైతులు అటూ ఇటూ కాకుండా, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

# శంషాబాద్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**శంషాబాద్ ప్రజాబలం ప్రతినిధి** శంషాబాద్ మున్సిపాలిటీ లో హైడ్రా కమిషనర్ రంగానాథ్ అకస్మీక తనిఖిలు జరిపారు. శంషాబాద్ లోని తొండుపల్లి చెరువు వద్ద కబ్జా కు గురైన 2 ఏకరల భూమి చూట్టు పెన్సింగ్ వెయ్యలని రెవిన్యూ, మునిసిపల్ అధికారులకు అదేశాలు ఇచ్చారు. అక్కడి కబ్జాలను పరిశీలించారు. కబ్జాలపై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని అన్నారు. తరువాత గొల్లపల్లి వద్ద స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన హోల్డింగ్ లను పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో హోల్డింగ్ నిర్మాణాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి సర్వేనెంబర్ 108 లో 2000 గజాలు పార్కు స్థలం కబ్జా అయిందని. దానిపై షాబాద్ ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. కబ్జా చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

ప్రజాబలం

28 మార్చ్ 2025 శుక్రవారం

# జమిలీకి జై కొట్టేస్తున్నారు...

దేశంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. 2014, 2019, 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టింది. అటు చాలా రాష్ట్రాల్లో సైతం రాగలిగింది. ఇంకొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారాన్ని పంచుకుంటుంది. ఎలా చూసినా బిజెపి బలమైన శక్తిగా ఉంది. అందుకే ఈ శక్తిని పదిల పరుచుకునేందుకు బిజెపి సరికొత్త ప్రయోగం 'జమిలి' వైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మాట చాలా రోజులుగా వినిపిస్తోంది. తెర వెనుక కార్యాచరణ జరుగుతోంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే మాత్రం బిజెపి జమిలి వైపేనని తేలిపోతోంది.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాలేదు. బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. జమ్మూ కాశ్మీర్ తో పాటు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యేసరికి జమిలి అంశం పక్కన పెట్టింది బిజెపి.తర్వాత మహారాష్ట్ర, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడంతో జమిలిపై కదలిక వచ్చింది. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బిజెపి భావిస్తోంది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న రికార్డులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడు బిజెపి పరిస్థితి బాగుంది. ఆ పార్టీపై పాజిటివ్ ప్రచారం ఉంది. అందుకే ఇటువంటి సమయంలో జమిలి ఎన్నికల ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. ఇప్పటికే జమిలి బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. ఆరు నెలల పాటు అధ్యయనం కూడా ముగిసింది. బిజెపి పాలిత రాష్ట్రాలే ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బలమైన మిత్రపక్షాలు కూడా కొనసాగుతున్నాయి. అందుకే జమిలీపై ఏకాభిప్రాయానికి వచ్చి.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతోంది బీజేపీ. మరి కాషాయ దళం ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.ప్రస్తుతం కేంద్రంలో పాలుపంచుకుంటున్న కీలక నేత చంద్రబాబు సైతం జమిలి కి జై కొట్టారు. అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ఖర్చు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఇది దేశానికి అవసరం కూడా అన్నారు. అయితే బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు–డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.మరోవైపు బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ ఎన్డిఏ భాగస్వామ్య పక్షం అధికారంలో ఉంది. ఆ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జమిలి జరిగితే తప్పకుండా సీఎం నితీష్ కుమార్ ఆహ్వానిస్తారు. అయితే ఈ విషయంలో పక్కా ఆలోచనతో అడుగులు వేస్తోంది భారతీయ జనతా పార్టీ. జమిలి ద్వారా సరికొత్త రికార్డులను క్రియేట్ చేయాలని చూస్తోంది.

# డీలిమిటేషన్..మన ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుంది: రేవంత్ రెడ్డి

## పునర్విభజనకు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మార్చి 27 డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. అసెంబ్లీలో లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశానికి వ్యతిరేకంగా సిఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా శాసన సభలో రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, డీలిమిటేషన్ జరిగితే లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోతుందని, డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతోందని, 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్లు నిలిపివేశారని దుయ్యబట్టారు

# పిల్లి గుండ్లకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇచ్చిన తెలంగాణ స్పీకర్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) మార్చ్ 27** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని పిల్లిగుండ్ల గ్రామానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇచ్చిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోషల్ డెవలప్మెంట్ ఫండ్తో రెండు టూ పీస్ సిఆర్ఐ పంపు మోటార్స్ తర్వాత వేరే పైప్ కూడా ఇంకొక మోటర్కువేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి తెలిపారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఎప్పటికప్పుడు తోడు నీడగా ఉండి ప్రతి విషయంలో సహాయ సహకారాలు అందిస్తున్న సంజీవరెడ్డి గారికి మరి ముఖ్యంగా సోషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇచ్చిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలేలోపే పునరావాసం పూర్తి

2027 నవంబర్ నాటికి పునరావాసం... డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం

రూ. 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది

మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం

గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు

అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం... ఆదాయం, జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలు

పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు




పోలవరం, మార్చి 27 :- 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. ఆ తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి

2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.

గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు

నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం? ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది.

మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు

పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# శ్రీరామ నవమి వేడులకు సిద్ధమవుతున్న అయోధ్య

## ఇప్పటికే నవమి వేడుకల సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించిన రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్

## ఏప్రిల్ 6న మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తిలకం దిద్దనున్న సూర్యభగవానుడు

అయోధ్య మార్చి 27 ;శ్రీరామ నవమి వేడులకు అయోధ్య సిద్ధమవుతున్నది. నవమి వేడుకల సంబంధించిన షెడ్యూల్‌ను రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. ఏప్రిల్ 6న నవమి సందర్భంగా ఆలయంలో బాల రామయ్య ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు చేయడంతో పాటు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసింది. నవమి వేడుకల రోజున ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాల జరుగనున్నాయి. ఇక మధ్యాహ్నం 12 గంటలకు హారతి అనంతరం సూర్య తిలకం కార్యక్రమం ఉండనున్నది. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు.ఏప్రిల్ 6 నుంచి రాబోయే 20 సంవత్సరాల వరకు సూర్య తిలకం ప్రతి శ్రీరామనవమి వేడుక రోజున ఆవిష్కృతం కానున్నది. ఇందు కోసం ఆలయ శిఖరం నుంచి సూర్య కిరణాలు గర్భాలయంలో కొలువైన బాల రాముడి నుదుటిన పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా అద్దాలు, లెన్సులు అమర్చనున్నారు. రూర్కీ నుంచి శాస్త్రవేత్తల బృందం ఇప్పటికే అయోధ్యకు చేరుకుంది. సూర్య తిలకం కోసం పరికరాలను అమర్చే పనిని ప్రారంభించింది. రాబోయే రోజుల్లో సూర్య తిలకం సమయం ప్రతి సంవత్సరం పెరగనున్నది. ఇందు కోసం శాస్త్రవేత్తల బృందం ఓ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ఈ సారి ఏప్రిల్ 6న నవమి వేడుకలు జరుగనున్నాయి. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల సమయంలో రామ్‌లల్లాకు సూర్య తిలకం కనిపించేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సూర్య తిలకం కేవలం ప్రతి శ్రీరామనవమి అంటే రామయ్య జన్మదినం రోజునే ఉంటుంది. శాస్త్రవేత్తలు దీనికి 'సూర్య తిలక్ మెకానిజం'గా పేరు పెట్టారు.సీబీఆర్ఐ (సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూర్కీకి చెందిన శాస్త్రవేత్తల బృందం ప్రతి రామనవమికి మధ్యాహ్నం 12 గంటలకు సూర్యకిరణాలు శ్రీరాముడి విగ్రహం నుదుటిపై 75 మిల్లీమీటర్ల వృత్తాకారంలో మూడు నుంచి నాలుగు నిమిషాల పాటు పడే విధంగా సూర్య తిలక్ మెకానిజమ్‌ను రూపొందించింది. గేర్ ఆధారిత సూర్య తిలక్ మెకానిజంలో కరెంటు గానీ, బ్యాటరీలు, ఐరన్‌ను ఉపయోగించరు. ఐఐటీ రూర్కీ సూర్య తిలక్ కోసం ప్రత్యేక ఆప్టో మెకానికల్ సిస్టమ్‌ను రూపొందించింది. ఇందులో ఆలయంలోని మూడో అంతస్తులో ఏర్పాటు చేసిన అద్దంపై సూర్యకిరణాలు పడతాయి. ఈ కిరణాలు అద్దంపై నుంచి పడుతూ వచ్చి రాంలాలా నుదిటిపై పడతాయి. బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోనామికల్ ఫిజిక్స్ పరిశోధన ప్రకారం.. సూర్య తిలకం వ్యవధి ప్రతి సంవత్సరం పెరుగుతుంది. 19 సంవత్సరాలు సమయం పెరిగి.. ఆ తర్వాత 2025 నవమి రోజు లాగా పునరావృతమవుతుంది.

## ప్రవీణ్ మృతికి ఆ రెడ్ కారే కారణమా...

రాజమండ్రి, మార్చి 27,తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద వద్ద పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ చనిపోయి కనిపించడం తెలుగు రాష్ట్రాలను షేక్ చేస్తోంది. ప్రవీణ్‌ది రోడ్డు ప్రమాదమని అనుకున్నప్పటికీ పాస్టర్లు మాత్రం ఇది హత్యగా అనుమానిస్తున్నారు. అందుకే ఈ కేసు చాలా సీరియస్ అయింది. ప్రభుత్వం కూడా సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ కోణాల్లో కేసు విచారణ చేస్తున్నారు. అర్ధరాత్రి వేల చనిపోయినట్టు గుర్తించిన పోలీసు?ల ఆ టైంలో ఏం జరిగిందో తెలుసుకుంటున్నారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలతో కూడిన టీం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో కీలకమైన ఆధారాలు సేకరించారు. ఇంకా ఎవరి వద్దైనా ఆధారాలు ఉంటే పోలీసులకు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ టూవీలర్‌పై వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్ లభించింది. వాటి ఆధారంగా కేసును ఎనలైజ్ చేసిన పోలీసులు రాత్రి సోమవారం రాత్రి 11.43 గంటలకు ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. టోల్ గేట్ నుంచి 11.31 నిమిషాలకు బయల్దేరిన తర్వాత ప్రమాదం జరిగిన 11. 43 నిమిషాల మధ్య ఏం జరిగిందనేది ఇప్పుడు కేసులో కీలకం. ఈ టోల్‌గేట్‌ను దాటుకొని ప్రవీణ్ వెళ్లిన వాహనంతోపాటు మరికొన్ని వాహనాలు అదే టైంలో అటుగా వెళ్లాయి. ఐదు వాహనాల్లో ఓ రెడ్ కలర్ కారు కూడా ఉంది. అది ప్రవీణ్ టూతోపాటే ముందుకు మూవ్ అయింది. ఇప్పుడు పోలీసులు ఆ కారుపై కూడా ఫోకస్ పెట్టారు. ఆ కారులో ఎవరు ప్రయాణించారు. మిగతా వాహనాలపై కూడా దృష్టి పెట్టారు. ప్రవీణ్ కుమార్ ఫోన్ కాల్‌డేటాను కూడా పోలీసులు ఎనాలసిస్ చేస్తున్నారు. ఆఖరి కాల్ రామ్మోహన్ ఆర్‌జేవైకి వెళ్లిందని పోలీసులు చెప్పారు. డెడ్‌బాడీ గురించి తెలిసిన తర్వాత ఆఖరి ఫోన్‌కాల్ చేసిన వ్యక్తికే ఫోన్ చేసి రప్పించారు. రామ్మోహన్ అతని భార్య వచ్చారు. వచ్చిన తర్వాత డెడ్‌బాడీ ప్రవీణ?కుమార్‌ది అని అన్నారు. విషయాన్ని కుటుంబ సభ్యలకు చేరవేశారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్‌కుమార్ తెలుగు రాష్ట్రాల్లోనే పెను సంచలనంగా మారింది. హైదరాబాద్ నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు అనుమాస్పద మృతిగా కేసు పెట్టారు. ఓవైపు కుటుంబ సభ్యులు, మరోవైపు పాస్టర్ల డిమాండ్‌తో ఈ కేసులో సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. కుటుంబ సభ్యుల సమక్షంలోనే పోస్టుమార్టం కూడా పూర్తి చేశారు. ప్రస్తుతానికి పోలీసులు విచారిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మేజిజస్ట్రేట్‌తో దర్యాప్తు చేయనున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మృతదేహం తీసుకెళ్లకుండానే పాస్టర్లు ఆందోళన చేపట్టారు. దీనిపై చాలా అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని, కుటుంబ సభ్యులను ఒప్పించి డెడ్‌బాడీని హైదరాబాద్‌కు తరలించారు. ప్రవీణ్ మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. కచ్చితంగా ఇది హత్య అయితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## లిక్కర్ స్కామ్ డొంక కదులుతోంది...

రాజమండ్రి, మార్చి 27,వైసీపీ అధినేత జగన్ కు లిక్కర్ స్కామ్ మెడకు చుట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ స్కామ్ లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగినట్లు నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ స్కామ్ పై వేగంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. లిక్కర్ స్కామ్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరాలా? లేక సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేయించాలా? అన్న దానిపై చంద్రబాబు నేడో, రేపో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈరోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి చర్చించడం కూడా దీనికి ప్రాధాన్యత లభించింది. గత జగన్ హయాంలో వైసీపీ ప్రభుత్వమే లిక్కర్ షాపులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించింది. లిక్కర్ షాపులను నిర్వహించడమే కాకుండా కేవలం నగదు లావాదేవీలను మాత్రమే అనుమతించింది. ఐదేళ్ల పాటు డిజిటల్ లావాదేవీలను అనుమతించకపోవడంతో అప్పటి కూటమి పార్టీల నేతలు కూడా లిక్కర్ లో భారీగా స్కామ్ జరిగినట్లు ఆరోపించారు. ఎన్నికలకు ముందు విమర్శలు చేశారు. నగదును మందుబాబుల నుంచి వసూలు చేసి వైసీపీ అగ్రనేతల ఇళ్లకు వెళ్లాయన్న ఆరోపణలు కూడా చేశారు. ఇదే సమయంలో లిక్కర్ దుకాణంలో అప్పుడు ప్రయివేటు సిబ్బందిని నియమించడంతో పాటు వారు వసూలు చేసిన డబ్బులు ఎక్కడకు వెళ్లాయన్న దానిపై విచారణ ప్రారంభం కానుంది. అయితే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాత్రం దుబాయ్ కు నాలుగు వేల కోట్ల రూపాయలు మద్యం ద్వారా వచ్చిన డబ్బులు పంపారని, మనీలాండరింగ్ కు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేయడమే కాకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన కోరడంతో ఇప్పుడు ఈడీ, సీబీఐ చేత దర్యాప్తు చేయించుతారా? లేక రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టి చర్యలు చేపడుతుందా? అన్నది నిర్ణయం జరగకపోయినా రెండు మూడు రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ మద్యం స్కామ్ లో ఉన్న సునీల్ రెడ్డి కోసం కూడా గాలింపు చర్యలు చేపట్టాని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.ప్రముఖ బాండ్లను తొలగించడం, నాసిరకం బ్రాండ్లను పెట్టడంతో పాటు 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిస్టలరీ కంపెనీల వద్ద నుంచి పెద్దయెత్తున ముడుపులు స్వీకరించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అతి పెద్ద కుంభకోణమని టీడీపీ నేతలు పదే పదే చెబుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వమే ఈ దర్యాప్తు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. సీబీఐ అంటే మళ్లీ జాప్యం జరిగే అవకాశముందని భావించి రాష్ట్ర ప్రభుత్వమే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసి జగన్ ను అరెస్ట్ చేయడానికి అవసరమైన అన్ని దారులు వెతుకుతున్నట్లే కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో అధికారులున్నట్లు తెలిసింది.

## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అడుగులు

ఒంగోలు, మార్చి 27, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి 81,900 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు తేల్చింది ప్రభుత్వం. అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడకుండా "ఆపరేషన్ మోడల్"లో అనుసంధానాన్ని పూర్తి చేయనుంది. దీనికి సంబంధించిన ఒక రూట్ మ్యాప్‌ని రెడీ చేస్తోంది ఏపీ ప్రభుత్వం.

దీనికి సంబంధించిన అన్ని అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కిలోమీటర్లు ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కిలోమీటర్లు, పైపులైను 17 కిలోమీటర్ల వరకు నిర్మిస్తారు. దీని కోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది.

ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది. పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. దీని కోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది. వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కిలోమీటర్లు, 12.05 కిలోమీటర్లు పైపులైన్, 6 లిఫ్టులు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

ఈ సెగ్మంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కిలోమీటర్లు, పైపులైన్ 5.7 కిలోమీటర్లు, మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. దీనికి రూ.32,350 కోట్ల ఖర్చు అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తైతే రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు ఇవే. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కిలోమీటర్ల పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మత్స్యసంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మరి ఏపీ ప్రభుత్వం వేస్తున్న ఈ అంచనాలు ఏ మేరకు సాకారం అవుతాయో చూడాలి

## కాకాణికి బిగిస్తున్న ఉచ్చు

నెల్లూరు, మార్చి 27, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే మాజీ మంత్రి కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే గత ప్రభుత్వంలో మంత్రిగా నెల్లూరు జిల్లాలో చక్రం తిప్పిన కాకాణికి జైలు గండం పొంచి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

కర్నూలు, మార్చి 27, వైసీపీ హయంలో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జీఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్ ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్ఆర్ మీడియా సంస్థలకు లబ్ది చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈ ఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.

76 పేజీల నివేదిక?

డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్లించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

## ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

విజయవాడ, మార్చి 27, రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. వీటిని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. మొదటిసారిగా ఇంటర్ విద్యలో ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు ఇంటర్ సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలో ఇంటర్మీడియట్ బోర్డు పలు మార్పులు చేసింది. ఈ మార్పుల వివరాలను తాజాగా జూనియర్ కళాశాలలకు పంపింది. ఇంటర్ మొదటి ఏడాదిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్‌కు పొడిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇప్పటివరకు ఇంటర్ గణితంలో ఏ, బీ పేపర్లు ఉండగా 75 మార్కుల చొప్పున 150 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఇకపై పబ్లిక్ పరీక్షల్లో ఈ రెండూ కలిపి ఒక్క పేపర్‌గానే ఇవ్వనున్నారు. మార్కులు సైతం వందకు కుదిస్తున్నారు. దీంతో వచ్చే ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులందరూ మ్యాథమెటిక్స్ ఒక్క పేపర్ వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది.అలాగే భౌతిక, రసాయనశాస్త్రాలు ఇప్పటివరకు 60 మార్కుల చొప్పున ఉండగా.. ఈ మార్కులు 85కి పెరిగాయి. మొదటి ఏడాదిలోని 15 మార్కులు, రెండో ఏడాదిలోని 15 మార్కులు కలిపి 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. బైపీసీలోని వృక్ష, జంతుశాస్త్ర సబ్జెక్టులు రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇవ్వనున్నారు. దీనిని జీవశాస్త్రంగా పిలుస్తారు. ఇందులో 43 మార్కులకు వృక్ష శాస్త్రం, 42 మార్కులకు జంతుశాస్త్రం ఉంటుంది. మొత్తం 85 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. సీఈసీ గ్రూపులో కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల చొప్పున ఒక పేపర్ ఉంటుంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం సబ్జెక్టులకు ఎలాంటి మార్పు చేయలేదు. ఆంగ్లం, కామర్స్‌లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. సైన్సు గ్రూపుల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలు ఉంటాయి. సీబీఎస్ఈ విధానంలో వీటిని ప్రవేశపెట్టారు.వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొత్తం పనిదినాలు 314 ఉన్నాయి. ఇందులో 79 సెలవులు ఉన్నాయి. మిగతా 235 రోజులు తరగతులు కొనసాగుతాయి. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున విద్యా సంవత్సరంలోనూ మార్పు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు క్లాసులు పునఃప్రారంభమవుతాయి. ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహించి, 24 నుంచి జూన్ ఒకటి వరకు సెలవులు ఇస్తారు. దసరా సెలవులు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఉంటాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరిలో, పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చిలో ఉంటాయి.

## భద్రాచలం భవనం కూలిన ఘటనలో ఒక కార్మికుడు మృతి

భద్రచలంలో ఒక భవనం కూలిన ఘటనలో కార్మికుడు మృతి చెందాడు. దాదాపు పదకొండున్నర గంటల పాటు శిథిలాల కింద చిక్కుకొని, కామేష్ మృత్యువుతో పోరాడాడు. రెస్క్యూ చేసి కాపాడిన 10 నిమిషాలకే కామేష్ మృతి చెందాడు. భవన శిథిలాల కింద నుంచి రక్షించి, హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించగాఅక్కడ కామేష్ మృతి చెందాడు. శిథిలాల కింద మరొకరు చిక్కుకున్నట్టు సమాచారం. మొదట ఆరుగురు మృతి చెందినట్లు వార్తలు వచ్చినా.. ఇద్దరు మాత్రమే చిక్కుకున్నారని, అందులో ఒకరు మృతి చెందారని అధికారులు నిర్ధారించారు.

# దుర్గగుడి భూముల లీజ్ పై నివేదిక

విజయవాడ, మార్చి 27, వందల కోట్ల ఖరీదు చేసే విజయవాడ దుర్గగుడి భూముల లీజు పొడిగింపు వ్యవహారంలో దేవాదాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు పొడిగింపుకు ముందే దుర్గగుడి భూముల ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించారు. వందల కోట్ల ఖరీదు చేసే విజయవాడ దుర్గగుడి భూముల్ని యాభై ఏళ్లకు లీజు పొడిగించాలనే ప్రతిపాదనలు వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ చర్యలు చేపట్టింది. విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో సర్వే నంబర్ 17లొ ఉన్న 5 ఎకరాల 98 సెంట్ల భూముల ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదికను సమర్పించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించారు.విజయవాడ నగరం మధ్యలో దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి ఉన్న భూముల్ని పలు సంస్థలకు లీజుకు ఇచ్చారు. ఈ క్రమంలో సిద్ధార్థ అకాడమీకి ఇచ్చిన 5.98 ఎకరాల భూమి లీజు పొడిగింపుపై ఆ శాఖ కమిషనర్ ఫిబ్రవరి 5వ తేదీన దేవాదాయ శాఖలో ప్రతిపాదించారు. దీనిపై అభ్యంతరాలు లేవనెత్తుతూ దేవాదాయశాఖ ఫిబ్రవరి 17 కమిషనర్‌కు మెమో పంపింది. ఆ తర్వాత ఫిబ్రవరి 17, 19 తేదీల్లో లీజు వ్యవహారంపై కమిషనర్ వివరణలు ఇచ్చారు.భూములపై కమిషనర్ ఇచ్చిన వివరణలతో సంతృప్తి చెందని దేవాదాయ శాఖ కార్యదర్శి వాటిపై పలు కొర్రీలు వేశారు. భూమి వాస్తవ స్థితితో పాటు దాని సరిహద్దుల్ని ఖరారు చేసి రీ సర్వే చేయడంతో పాటు వాటిని డిజిటలైజ్ చేయాలని సూచించారు. దుర్గ గుడికి చెందిన భూమి లీజుకు సంబంధించిన అసలు ప్రతులను జత చేయాలని, లీజు నియమ నిబంధనలు అమలు చేస్తున్నారో లేదో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు.విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్‌లకు అనుగుణంగా భూమి వినియోగాన్ని నిర్ధారించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ అండ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ శాఖ చట్టం 2003కు అనుగుణంగా నిబంధనలు అమలవుతున్నాయో లేదో స్పష్టం చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.1978 డిసెంబర్ 6వ తేదీన జరిగిన దుర్గగుడి భూముల లీజ్ అగ్రిమెంట్ నిబంధనల అమలు స్థితిని తెలియచేయాలని, లీజుదారులు నిబంధనలు అమలు చేసిన తీరుపై సమగ్ర వివరాలు తెలియచేయాలని, అద్దె చెల్లింపులు, బకాయిల వివరాలను తెలియచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దుర్గ మల్లేశ్వర దేవస్థానం విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో జరిగే అన్ని పరిణామాలను బేరీజు వేసుకుని లీజు ధరను ఖరారు చేయాలని, దీనిపై అత్యవసరంగా నివేదికను సమర్పించాలని దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్‌చంద్ ఉత్తర్వులు జారీ చేశారు.విజయవాడ నగరం మధ్యలో వందల కోట్ల ఖరీదు భూముల్లో నలభై ఐదు ఏళ్ల క్రితం విద్యా సంస్థల్ని ఏర్పాటు చేశారు. సిద్ధార్థ అకాడమీ పేరుతో జరిగిన ఈ భూముల లీజు గడువు ముగియడంతో వాటిని పొడిగించాలనే ప్రతిపాదనలు దేవాదాయ శాఖకు చేరాయి. లీజు గడువును యాభై ఏళ్లకు పొడిగించడంతో పాటు నామమాత్రపు రుసుము చెల్లించాలనే ప్రతిపాదనపై దేవాదాయశాఖ ఎస్టేట్స్ విభాగం అభ్యంతరం తెలిపింది. ఈ తరహా ప్రతిపాదనలు దేవస్థానం ప్రయోజనాలకు నష్టం కలిగిస్తాయని, యాభై ఏళ్ల తర్వాత భూముల పరిస్థితిని ఇప్పుడే నిర్ధారించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం భూముల్లో ఉన్న లీజుల్ని పొడిగించాలని ప్రభుత్వ స్థాయిలో ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు అందడంతో దేవాదాయ శాఖ అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఏడాదికి రూ.10లక్షల రుపాయల లీజుతో యాభై ఏళ్ల పాటు ఈ లీజును పొడిగించాలనే ప్రతిపాదనలు ఆ శాఖకు చేరాయి. విజయవాడ నగరం మధ్యలో ఉన్న ఖరీదైన భూములు కావడం, లీజు ద్వారా వచ్చే ఆదాయం భూముల విలువకు తగినట్టు లేకపోవడంతో ఈ వ్యవహారంలో నిర్ణయం తీసుకోవడానికి దేవాదాయ శాఖ కార్యదర్శి సుముఖత చూపలేదు.విజయవాడ నగరంలో విద్యా సంస్థకు యాభై ఏళ్ల పాటు ఆరెకరాల లీజును పొడిగించాలనే ప్రతిపాదనలకు దేవాదాయ శాఖ అభ్యంతరం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత భూముల స్వాధీనత సాధ్యపడదని, ఇప్పటికే యాభై ఏళ్లుగా లీజులో ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేసినట్టు దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. లీజును పొడిగించాలంటే మూడేళ్లకోసారి మాత్రమే పొడిగించాలని ఒకేసారి యాభై ఏళ్ల పాటు లీజు పొడిగించడం సరికాదనే అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.దుర్గగుడికి చెందిన భూముల లీజు పొడిగింపుపై సీఎంఓలో అధికారుల నుంచి దేవాదాయశాఖపై ఒత్తిడి పెరగడంతో భూముల వాస్తవ పరిస్థితిపై సమగ్ర సర్వే చేపట్టాలని దేవాదాయశాఖ కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దేవాదాయ భూముల వివరాలను డిజిటలైజ్ చేయాలని, లీజుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా సమగ్ర డేటా రూపొందించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి ఆదేశించినట్టు తెలుస్తోంది. అయితే అవి అమలు కాలేదు.విజయవాడ దుర్గగుడి భూముల లీజు వ్యవహారం వెలుగు చూడటంతో దుర్గగుడి భూములపై సమగ్ర నివేదిక సమర్పించాలని దేవాదాయశాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత పదేళ్ల కాలంలో వందల కోట్ల దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతమైనట్టు ఫిర్యాదులు అందడంతో సమగ్ర సర్వే చేపట్టాలని ఆ శాఖ భావిస్తోంది.విజయవాడ దుర్గగుడితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమైన ఆలయాలకు దాతలు ఇచ్చిన భూములు అన్యాక్రాంతం కావడానికి రాజకీయ నాయకులే కారణమని చెబుతున్నారు. లీజుల ద్వారా ప్రభుత్వానికి మార్కెట్ ధరల ప్రకారం రావాల్సిన ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించడంపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.మరోవైపు దేవాదాయ శాఖలో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం కమిషనర్‌లకు ఉంటుంది. వాటిని అమోదించడం వరకే సెక్రటరీ బాధ్యత కావడంతో వివాదాస్పద నిర్ణయాలకు అమోదించడానికి వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. న్యాయస్థానాల్లో కేసులు నమోదైతే సెక్రటరీలు బాధ్యత వహించాల్సి వస్తుందనే కారణంతోనే లీజుల వ్యవహారానికి సుముఖత చూపడం లేదు.

# రాగి పాత్రల్లో నీళ్లు తాగితే ఎంతో ఆరోగ్యం



రాగి పాత్ర... అంటే ఏంటి అని అడిగే వాళ్ళు కూడా ఉంటారు ఈ రోజుల్లో. ఎందుకంటే... ఇపుడంతా ప్లాస్టిక్, గాజు గ్లాసులే ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. వీలైతే పేపర్ గ్లాసులు కూడా వాడేస్తున్నారు. కానీ, రాగి పాత్రలో మంచినీళ్ళు తాగితే ఎంత మంచిదో తెలుసా? ఇది బ్యాక్టీరియాను అరికడుతుందని పరిశోధనలో తేలింది.రాబ్ రీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్లాస్టిక్, మట్టి, రాగి పాత్రలలో విరోచనాకారి అయిన బాక్టీరియాతో కూడిన నీటిని వాటిలో ఉంచి, 48 గంటల తరువాత ఆ నీటిపై పరిశీలన చేశాడు. రాగి పాత్రలో ఉంచిన నీళ్ళలో బాక్టీరియా శాతం తగ్గింది. అదే ప్లాస్టిక్, మట్టి పాత్రలో ఉన్న బాక్టీరియా శాతం రెండింతలు అయ్యింది.

రాగి పాత్ర వల్ల ఉపయోగాలు:

జీర్ణ వ్యవస్థకు మంచిది: రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్, అజీర్ణం వంటివి తగ్గడమే కాకుండా, కడుపుకి హాయి కలిగించి, ప్రాణాంతకరమైన బాక్టీరియాను కూడా నిర్మూలిస్తుంది. కిడ్నీ, లివర్ చురుకుగా పనిచేయడంలో తోడ్పడుతుంది.

బరువు తగ్గిస్తుంది: మనం అధిక బరువు తగ్గడానికి రకరకాల పండ్లు, కూరగాయలు వంటివి తింటూ ఉంటాం. కాని వాటివల్ల వచ్చే ప్రయోజనాల కన్నా, వాటికి ఖర్చుపెట్టిన డబ్బు వ్యర్థం అయిందన్న దిగులే ఎక్కువ. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అది జీర్ణ వ్యవస్థను సరైన మార్గంలో నడిచేలా చేసి, కొవ్వు మరియు ఇతర చెడు బాక్టీరియాను శరీరం నుండి తీసేస్తుంది.

గాయాలను త్వరగా నయం చేస్తుంది: రాగిలో ఉండే యాంటి-బాక్టీరియాతత్వం శరీరంలోని అనేక గాయాలను వేగంగా నయం చేయడంతోపాటు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరిచి, శరీరంపై ఉన్న గాయాలనే కాకుండా లోపల ఉన్న గాయాలను, ముఖ్యంగా కడుపులో ఉన్న గాయాలను కూడా తగ్గించడంలో సహాయం చేస్తుంది.

వయసును దాచేస్తుంది: కొంతమంది ఆరోగ్యపరంగా ఎంత చురుకుగా ఉన్నా వారి వయసుకు మించి కనిపిస్తూ ఉంటారు. ఈ సమస్య నుంచి బాధపడేవారు చాలామంది ఉన్నారు. ఇలాంటి వారు రాగి నుండి ఉత్పత్తి అయ్యే ప్రయోజనాలతో వారి సమస్య నుండి విముక్తి లభిస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలు, ముడతలు వంటివి రాగి తగ్గిస్తుంది.

క్యాన్సర్ వ్యాధి నుండి పోరాడుతుంది: రాగిలో ఉండే యాంటి-ఆక్సిడెంట్స్ క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన రోగాల నుండి కాపాడుతాయి. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వారు చేసిన పరిశోధనాల ప్రకారం రాగి క్యాన్సర్‌ను ఎలా రానివ్వకుండా చేస్తుందో కనుగొనలేకపోయారు. కాని రాగి నిరంతరం క్యాన్సర్ వ్యాపింపజేసే వైరస్‌ను అడ్డుకోవడంలో తోడ్పడుతుందని ఆ పరిశోధనల్లో తేలింది.

మెదడును మెరుగుపరుస్తుంది: మన శరీర భాగంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి మెదడు. మనిషి శరీరంలో ప్రతీ ఒక్క భాగానికి మెదడుతో సంబంధాలు కలిగి ఉంటాయి. మెదడు నుండి ఆయా భాగాలకు న్యూరాన్ల ద్వారా సంకేతాలు అందుతాయి. ఈ న్యూరాన్లను మైలిన్ తొడుగు కాపాడుతుంది. రాగిలో ఉండే విలువైన పదార్థాలు ఈ మైలిన్ తొడుగును కపాడంతోపాటు, మెదడును చురుకుగా, యవ్వనంగా తయారుచేస్తుంది.

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వారి ప్రకారం రాగిని రోజుకు 12మి.గ్రా కన్నా ఎక్కువ తీసుకునే అవసరం లేదు అంటే రాగి పాత్రలో కనీసం 8 గంటలు ఉంచిన మంచి నీటిని రోజుకి 3 నుంచి 4 సార్లు తీసుకుంటే సరిపోతుంది. అలాగే రాగి పాత్రని సబ్బుతో కాకుండా సగం కోసిన నిమ్మ చెక్కతో లేదా వంట సోడాతో రుద్ది నీటితో కడిగితే సరిపోతుంది.

# టెస్లాకు వరుస షాకులు

న్యూఢిల్లీ, మార్చి 27, (న్యూస్ పల్స్) చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం బీవైడీ ఇదివరకే ఎలన్ మస్క్, టెస్లా ఆధిపత్యానికి సవాల్ విసురుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు, యూరప్‌కు చెందిన మరో రెండు ప్రముఖ కార్ల తయారీ సంస్థలు బీఎండబ్ల్యూ , ఫోక్స్‌వ్యాగన్ కూడా అమ్మకాల విషయంలో టెస్లాను వెనక్కి నెట్టాయి. టెస్లాకు చైనా, అమెరికా తర్వాత యూరప్ అతిపెద్ద మార్కెట్. కానీ ఇక్కడ కూడా చైనాకు చెందిన బీవైడీ.. టెస్లాకు గట్టి పోటీ ఇస్తుంది. అంతేకాకుండా, యూరప్‌కు చెందిన ఫోక్స్‌వ్యాగన్, బీఎండబ్ల్యూ గ్రూప్ ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు యూరోపియన్ మార్కెట్‌లో గణనీయంగా పెరిగాయి. దీని ప్రభావం టెస్లా అమ్మకాలపై స్పష్టంగా కనిపిస్తోంది.యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్రవరి నెల టెస్లాకు అంతలా కలిసి రాలేదు. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం, జాటో డైనమిక్స్ అనే రీసెర్చ్ ప్లాట్ ఫామ్ విడుదల చేసిన డేటా ప్రకారం ఫిబ్రవరిలో యూరప్‌లో టెస్లా అమ్మకాలు భారీగా పడిపోయాయి. యూరోపియన్ యూనియన్‌లోని 25 దేశాలు, బ్రిటన్, నార్వే, స్విట్జర్లాండ్‌లను కలిపి యూరోపియన్ మార్కెట్‌లో ఫిబ్రవరిలో టెస్లా అమ్మకాలు 44 శాతం తగ్గాయి. దీంతో కంపెనీ మార్కెట్ వాటా కూడా 9.6శాతానికి పడిపోయింది. ఈ నెలలో కంపెనీ కేవలం 16వేల యూనిట్ల కార్లను మాత్రమే విక్రయించగలిగింది. గత ఐదేళ్లలో ఫిబ్రవరి నెలలో ఇదే అత్యల్ప మార్కెట్ వాటా ఇదే కావడం గమనార్హం.సమయంలో ఫోక్స్‌వ్యాగన్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఏకంగా 180శాతం మేర పెరిగాయి. కంపెనీ మొత్తం 20వేల కార్లను విక్రయించింది. మరోవైపు బీఎండబ్ల్యూ, దాని అనుబంధ సంస్థ మినీ బ్రాండ్ కలిపి ఫిబ్రవరిలో 19వేల యూనిట్ల కార్లను విక్రయించాయి. యూరప్‌లో చైనా ఎలక్ట్రిక్ కార్ల బ్రాండ్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. బీవైడీ అమ్మకాలు 94 శాతం పెరిగి 4వేల యూనిట్లకు చేరుకోగా, పోల్‌స్టార్ అమ్మకాలు 84 శాతం పెరిగి 2వేల యూనిట్లుగా నమోదయ్యాయి. అలాగే, ఎక్స్‌పెంగ్ వెయ్యి కార్లను, లీప్‌మోటర్ 900 కార్లను విక్రయించాయి. విశేషం ఏమిటంటే.. చైనాకు చెందిన అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలు టెస్లా కంటే ఎక్కువగా ఉన్నాయి.కార్ల అమ్మకాల పరంగా చూస్తే 2024లో టెస్లా 17.7 లక్షల కార్లను ఉత్పత్తి చేసింది. అదే సమయంలో బీవైడీ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 17.6 లక్షలుగా ఉన్నాయి. ఇందులో బీవైడీ హైబ్రిడ్ కార్ల అమ్మకాలు కూడా కలిపితే ఆ సంఖ్య 42.5 లక్షలకు చేరుకుంటుంది.

# చిరంజీవి పేరుతోనే రావిపూడి అనిల్ సినిమా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 27** మెగాస్టార్ చిరంజీవి నెక్స్ మూవీ మీద అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మాస్ ప్రేక్షకులను అలరించే అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా, ఈ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ దశ పూర్తయిందని దర్శకుడు అనిల్ రావిపూడి స్వయంగా సోషల్ మీడియాలో ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవితో కథా చర్చలు పూర్తి కావడం, ఆయన సానుకూలంగా స్పందించడంతో చిత్ర యూనిట్ ఉత్సాహంగా ఉంది.అనిల్ రావిపూడి తన ట్వీట్‌లో, చిరంజీవి గారికి సినిమాలో తన పాత్ర అయిన 'శంకర్ వరప్రసాద్'ను పరిచయం చేశానని, ఆయన కథను ప్రేమగా స్వీకరించి ఆసక్తిగా విన్నారని తెలిపారు. త్వరలోనే ముహూర్తం ఖరారు చేసి, చిరునవ్వుల పండగను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాకు 'చిరు అనిల్' ప్రాజెక్ట్ అనే పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. స్క్రిప్ట్ ఫైనల్ కావడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. సినిమాలో చిరంజీవి అసలు పేరు 'శంకర వర ప్రసాద్'ను ప్రముఖంగా చూపిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో 'శంకర్ దాదా ఓ:బీ'లో కూడా ఇదే పేరుతో ఆయన అలరించారు.ఈ చిత్రం చిరంజీవిని మళ్లీ పూర్తి స్థాయి మాస్, ఫన్ అవతారంలో చూడాలని ఎదురుచూస్తున్న అభిమానులకు ఒక ట్రీట్‌గా ఉండనుంది. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ .. చిరంజీవి స్పెషల్ మేనరిజమ్స్ కలగలిస్తే తెరపై ఎలాంటి వినోదం పండుతుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ఖరారు అయిన సంగతి తెలిసిందే.మ్యూజిక్ కు సంబంధించిన పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నాలుగు పాటలు ఇప్పటికే కంపోజ్ అయ్యాయని సమాచారం. చిత్ర బృందం ప్రీ-ప్రొడక్షన్ పనులను ఎక్కడా ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తోంది. మెగాస్టార్ తదుపరి చిత్రం 'విశ్వంభర' విడుదలైన వెంటనే ఈ కొత్త ప్రాజెక్ట్‌పై పూర్తి దృష్టి సారించేలా మే నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ ప్రాజెక్ట్‌ను తక్కువ సమయంలో పూర్తి చేసి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ గా పెట్టుకున్నారు. సంక్రాంతి సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని, అనిల్ రావిపూడి మెగాస్టార్‌తో కలిసి మరోసారి విజయాన్ని అందుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం ఎంపిక చేసేందుకు ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ సినిమా లాంచ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి, మెగాస్టార్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి ఒక పెద్ద వినోదాల విందును అందించడానికి రెడీ అవుతుంది

# జేఈఈ డ్రెస్ కోడ్...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ తుది విడత పరీక్షలు సమీపిస్తున్నాయి. ఈ క్రమంలో పరీక్షల నిర్వహణకు ఎన్‌టీఏ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 2, 3, 4, 7, 8, 9 తేదీల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో షిఫ్టు పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్ 8వ తేదీన పరీక్ష మొదటి షిఫ్టులో మాత్రమే జరగనుంది. అలాగే ఏప్రిల్ 9న పేపర్ 2ఏ (బీఆర్క్), పేపర్-2బి (బిప్లానింగ్, పేపర్ 2ఎ, బి (బీఆర్క్, బి ప్లానింగ్) పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరగనుంది. ఇక ఇప్పటికే సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు ఇప్పటికే అందుబాటులో తీసుకురాగా.. తాజాగా జేఈఈ మెయిన్ సెషన్ 2 అడ్మిట్ కార్డులు కూడా ఎన్టీయే విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పరీక్ష రాసే అభ్యర్థులకు పలు ముఖ్య సూచనలు జారీ చేసింది. విద్యార్థుల డ్రెస్ కోడ్‌పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రతి తప్పు ప్రశ్నకు నెగెటివ్ మార్కులు ఉంటాయి. అందుకే ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి జవాబులు గుర్తించాలి.


జేఈఈ అభ్యర్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలు ఇవే..

పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలి. ఉదయం సెషన్‌లో 8.30, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకే గేట్లు మూసి వేస్తారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించరు. ఉదయం 7.30 నుంచి 8.30, మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల మధ్య పరీక్షా కేంద్రాల్లోకి అనుమాతిస్తారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరు.ఆధార్, పాస్‌పోర్ట్, రేషన్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు (ఐడెంటిటీ) కార్డు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లాలి.రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలు, ట్రాన్స్‌పరెంట్ పెన్ను, అడ్మిట్ కార్డును మాత్రమే అనుమతిస్తారు. బీఆర్క్ పరీక్షకైతే పెన్సిల్, స్కేల్, రబ్బర్, జామెంట్రీ బాక్స్ తీసుకెళ్లవచ్చు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు స్కార్ఫ్‌లు, మఫ్లర్‌లు, స్టోల్స్, షాల్స్, టోపీలు, రంగుల కళ్ళద్దాలు ధరించరాదు.పాకెట్స్ లేకుండా వదులుగా ఉండే దుస్తులు మాత్రమే ధరించాలి.దుస్తులపై మెటాలిక్స్ అలంకారాలు ఉంటే అనుమతించరు. బూట్లు, మందమున్న చెప్పులు వేసుకోకూడదు.లోహాలతో కూడిన వస్తువులు, ఆభరణాలు, నగలు లేకుండా చూసుకోవాలి. ఉంగరాలు, గాజులు వేసుకోకుంటే మంచిది.

# ఏపీని నెంబర్ వన్ చేయడమే చంద్రబాబు లక్ష్యం



కుప్పం: ఏపీని నెంబర్ వన్ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని నారా భువనేశ్వరి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రజలే కుటుంబసభ్యులు, ఆయన నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారన్నారు. కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో బుధవారం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. పేదరికం లేని సమాజం స్థాపించాలని చంద్రబాబు అనునిత్యం తపిస్తారని చెప్పారు. స్వర్ణాంధ్ర - విజన్ 2047 లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, ఒక్కోసారి ఆయన రాత్రి 12 గంటల వరకూ పనిచేస్తారని, అయినా ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి యోగా చేస్తారని వివరించారు. తనకు చిన్న వయసులోనే వివాహమైందని, రాజకీయాల గురించి అప్పట్లో తనకు తెలీదన్నారు. తాను హెరిటేజ్ వ్యవహారాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చూసుకునేదాన్ని, చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని చెప్పారు. వారిని చూస్తే తనకు గర్వంగా అనిపిస్తుందన్నారు. యువత బాగా చదువుకోవాలని, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించాలని పిలుపు ఇచ్చారు. టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని, యువత క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపై దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని భువనేశ్వరి చెప్పారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లక్కూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.

ఈ?1 వీసా అంటే ఏమిటి?

ఇది నాన్?ఇమిగ్రెంట్ వీసా, అమెరికాలో ఫుల్?టైమ్ విద్య కోసం విదేశీ విద్యార్థులకు అనుమతినిస్తుంది. అమెరికా విద్యాసంస్థలు ఏటా రెండు సెమిస్టర్లలో (ఆగస్టు?డిసెంబర్, జనవరి?మే) ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు ఎక్కువగా ఆగస్టు సెమిస్టర్‌లో వెళ్తారు. అయితే, కఠిన వీసా విధానాలతో ఈ కలలు కల్లలవుతున్నాయి. ఈ తిరస్కరణల వెనుక అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడం వంటి కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, విద్యార్థులు ఆర్థిక స్థిరత్వం, సరైన డాక్యుమెంటేషన్, చదువు తర్వాత స్వదేశం తిరిగి వెళ్లే హామీని స్పష్టంగా చూపించాల్సి వస్తోంది.అమెరికా టౌన్ మీద మోజు పెంచుకుని.. చదివితే అక్కడే చదవాలని ఉద్యోగం చేస్తే అక్కడే చెయ్యాలని అప్పుడు కన్న డాలర్ డ్రీమ్స్ ఇప్పుడు ఒక్కటొక్కటిగా బద్దలైపోతున్నాయి. ఎదర బతుకంతా చిందరబందరే అని జ్ఞానోదయాలయ్యాక నిద్ర మత్తు వదిలించుకుని కొద్దికొద్దిగా రియాలిటీలోకి వస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల్ని చించిపారేసి కొత్తకొత్త రూళ్ల కర్రతో బాదేస్తున్న ట్రంప్ ఐడియాలజీ మనోళ్ల ప్రాణాల మీదికొస్తోంది. అమెరికా ఆశల్లో తేలియాడిన లక్షలాదిమంది భారతీయులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. బెటర్ ఎడ్యుకేషన్, బెటర్ లివింగ్ కండిషన్లు, బెటర్ మనీ, బెటర్ ఆపర్చునిటీస్ కోసం మనోళ్లు ఆశగా చూసే దేశాలు యూకే, యూఎస్. ఆస్ట్రేలియా, కెనడా. ఏటా 13 లక్షల మంది భారతీయులు విదేశాలకు వెళ్తుంటే.. అందులో మన తెలుగువాళ్లే ఎక్కువ. ఆ తెలుగువాళ్లలో కూడా అమెరికా టూరేసేవాళ్లే ఎక్కువ. ఇప్పుడు అమెరికాలోనే వీళ్ల ఆశలన్నీ అడ్డం..

# కరీంనగర్ లో క్షుద్రపూజల కలకలం

వరంగల్, మార్చి 27, మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు.

ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళు తున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు అనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతి లో దుస్తులు ఉండటం చూసి స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్ధం వస్తున్న వైపు నెమ్మదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళు _న్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్లు అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్నట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తులు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది.గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో చోటుచేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియటంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళ్లు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ప్రపంచమంతా విజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళ్తుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్పటికీ పసుపు, కుంకుము, నిమ్మకాయలు, నల్లకోడి, వెంట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారిపోయారన్నది అర్థం చేసుకోవచ్చుముగ్గులు, నిమ్మకాయలు వేసి క్షుద్ర పూజలు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించనా.. కొంత మంది మాత్రం మూర్ఖంగా వ్యవహరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూర్ఖులు.

# పోలీసులకు చిక్కిన లేడీ డాన్

హైదరాబాద్, మార్చి 27, గంజాయిని సరఫరా చేస్తూ ఒక లేడీ డాన్ మూడు రాష్ట్రాలను ముప్పుతిప్పలు పెడుతుంది. చివరకు హైదరాబాద్ ఎక్సైజ్ పోలీసులు లేడీ డాన్ సంగీత సాహును అరెస్ట్ చేశారు. ఒడిశాకు చెందిన సంగీత సాహు గంజాయిని అనేక మందికి సరఫరా చేస్తూ లక్షల రూపాయలను ఆర్జించారు. నాలుగేళ్ల నుంచి ఈ గంజాయి వ్యాపారంలోకి దిగిన లేడీ డాన్ సంగీత సాహు ఒడిశాతో పాటు తెలంగాణ రాష్ట్రాలలో అనేక మందికి గంజాయిని సరఫరా చేస్తుంది. రెండు చేతులా సంపాదిస్తుంది. పోలీసులకు చిక్కకుండా ఇన్నాళ్లు తప్పించుకుంది. గతంలో అనేక సార్లు సంగీత సాహు పోలీసులకు రికార్డులకు ఎక్కినప్పటికీ ఆమెపై పోలీసులు ఒక కన్నేశారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లోని గంజాయి వ్యాపారులతో టచ్ లో ఉండి వారికి సరఫరా చేస్తూ లక్షలు సంపాదిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడింది. ఒడిశా రాష్ట్రంలోని కుర్ధా జిల్లాలోని కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీత సాహు భువనేశ్వర్ కు దగ్గరగా ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో సులువుగా గంజాయి వ్యాపారాలను యధేచ్ఛగా నిర్వహిస్తుంది. పోలీసుల కళ్లు కప్పి తప్పించుకుతిరుగుతూ వారిని ముప్పు తిప్పలు పెడుతుంది. అనేక మార్గాల ద్వారా గంజాయిని సరఫరా చేస్తూ వెంటనే తన అనుచరుల ద్వారా డబ్బును తెప్పించుకోవడం సంగీత సాహుకు అలవాటు. ఈ విషయం తెలిసిన పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంగీత సాహు కార్యకలాపాలపై ఒక కన్నేసి ఉంచారు. వివిధ రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో ఫోన్ లోనే బేరాలు మాట్లాడుకుని వారికి యధేచ్ఛగా సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు అయితే తాజాగా హైదరాబాద్ లోని ధూల్ పేట్ లో గంజాయి వ్యాపారులకు 41.3 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ సంగీత సాహు పట్టుబడటంతో ఈమె వెలుగులోకి వచ్చింది. ధూల్ పేట్ లో కొందరు వ్యాపారులకు గంజాయిని సరఫరా చేసినట్లు తెలియడతో పాటు గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే సంగీత సాహుపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కూడా అనేక కేసులున్నాయి. అయితే సంగీత సాహును అరెస్ట్ చేయడానికి ఒడిశాకు వెళ్లిన ఎక్సైజ్ శాఖ పోలీసులు అక్కడి పోలీసుల సహకారంతో అరెస్ట్ చేసి నగరానికి తీసుకు వచ్చారు. సోషల్ మీడియాలో వీడియోలు పోస్టులు చేస్తూ గంజాయి వ్యాపారాన్ని యధేచ్ఛగా నిర్వహిస్తున్న ఈ కిలాడీ లేడీ ఎట్టకేలకు కటకటాలపాలయింది.

# కేసుల ఉచ్చులో మాజీలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని 2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పోయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

## బోయపల్లిలో హైడ్రా కూల్చివేతలు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోయపల్లి ఎన్ క్లివ్ లో రోడ్డుని ఆక్రమించి అక్రమంగా క్రికెట్ ఇండోర్ కోర్ట్ నిర్మించడంతో హైడ్రా ఆధ్వర్యంలో ఆక్రమించిన క్రికెట్ కోర్ట్ స్థలాన్ని కూల్చివేసారు. అడ్డుకున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కాలనీ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. స్థానిక టిఆర్ఎస్ నాయకుడు మాజీ కార్పొరేటర్ భర్త బోయపల్లి శేఖర్ హైడ్రాధికారులపై దాడికి ప్రయత్నం చేసాడు.

కూల్చివేతలు అడ్డుకున్నాడు. 1982లో వెంచర్ చేసి సగానికి పైగా ప్లాట్లు విక్రయించారు. విక్రయించని ప్లాట్ లకు సంబంధించిన కాలనీకి ప్రధానమైన మూడు రోడ్లను కబ్జాలు చేసి ప్రైవేటు క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసారు. వెంచర్ ప్లాట్లు కొన్న కాలనీవాసులకు రోడ్డు వదలకపోవడంతో బోయపల్లి ఎంక్లేవ్ కాలనీవాసులు హైడ్రాను ఆశ్రయించారు.

# ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హత

**ప్రజాబలం ప్రతినిధివరంగల్, మార్చి 27,** తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మె?దలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మె?దలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు.అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.కాగా, తెలంగాణలో మె?త్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.

# భద్రాచలం కొత్త డిజైన్స్ రెడీ...

**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల అయ్యాయి. ఈ డిజైన్లు ఆకట్టుకునేలా ఉన్నాయని భక్తులు అంటున్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఆనంద్‌సాయి కొన్ని డిజైన్లను రూపొందించారు. ఆలయ అభివృద్ధిపై ఈ కొత్త డిజైన్లను ప్రభుత్వం విడుదల చేసింది.మాడ వీధుల విస్తరణ, ఇతర పనులకు ప్రభుత్వం రూ.60 కోట్లను మంజూరు చేసింది. మాడ వీధుల విస్తరణలో భాగంగా ఇళ్లు, భూములను కోల్పోతున్న వారిని రెవెన్యూ, దేవస్థానం అధికారులు గుర్తించగా.. 45 మందికి రూ.34 కోట్లు పరిహారం అందించాల్సి ఉంది.సీతారాముల కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అధికారులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే వివరాల గురించి సీఎం రేవంత్ ఆరా తీశారు. నష్టపరిహారం విడుదల కావాల్సి ఉందని మంత్రి తుమ్మల చెప్పారు. ఇటీవల భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం.. రెండు, మూడు రోజుల్లో భూ నిర్వాసితుల పరిహారం అందుతుందని ప్రకటించారు. మంగళవారం రూ.34 కోట్లు విడుదల చేయగా.. ఏళ్ల తరబడి స్థానికులు, భక్తులు ఎదురుచూస్తున్న భద్రగిరి అభివృద్ధికి తొలి అడుగు పడినట్లయింది. ఈ మేరకు 45 మంది నిర్వాసితులతో ఆర్డీవో సమావేశమై నిరభ్యంతర పత్రాలు స్వీకరించారు.వీరికి బుధవారం నష్టపరిహారం చెక్కులను ఇచ్చే అవకాశముంది. శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిపించేలా సన్నాహాలు చేస్తున్నారు అధికారులు.

## ఎస్ ఎల్ బీసీ ప్రమాదానికి మల్లెల తీర్థమే కారణమా...

**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** (న్యూస్ పల్స్)టన్నెల్ లో ఇరుక్కుపోయిన వారి ఆచూకీ తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులుగా అనేక ప్రయత్నాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల సేవలను వినియోగించుకుంది. కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దింపింది. అయినప్పటికీ ఇప్పటివరకు కేవలం రెండు మృతదేహాలను మాత్రమే వెలికి తీయగలిగింది. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో ఉన్న ఓ మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. అయితే అతనికి సంబంధించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో రెస్క్యూ బృందాలు తవకాలు జరిపాయి. డి 1, డి 2 చోట కాకుండా.. ఇతర ప్రాంతాల్లో తవ్వకాలు జరపగా మృతదేహం ఆనవాళ్లు లభించాయి. గ్యాస్ కట్టర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ శిధిలాలను తొలగించారు. మృతదేహాన్ని బయటకి వెలికి తీశారు. ఘటన జరిగిన నెలరోజుల అనంతరం రెండో మృతదేహం లభించడం విశేషం. అయితే చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టన్నెల్ కూలిపోయిన సంఘటన గత నెల 22న జరిగింది. అందులో 8 మంది చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్మీ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, కేరళ కెడావర్ డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగించుకుంది. ఇక సరిగ్గా 15 రోజుల క్రితం గురుప్రీత్ సింగ్ అనే కార్మికుడి మృత దేహం లభ్యమైంది. అప్పటినుంచి తవ్వకాలు చేపడుతున్నప్పటికీ మొన్నటి వరకు ఎటువంటి పురోగతి లభించలేదు. ఇక సోమవారం లో రెస్క్యూ ఆపరేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమీక్షలో టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉందని.. అది ఏ క్షణమైనా కూలిపోతుందని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు,మంత్రులు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణం శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మల్లెలతీర్థం జలపాతమే కారణమని నీటి రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్లెల తీర్థం జలపాతం నీరు ఊటనీరుగా మారి.. సొరంగం పై కప్పు కూలడానికి కారణమైందని చెబుతున్నారు. దేవాదుల ప్రాజెక్టును చలివాగుండం చేసిన విషయం తెలిసిందే.

# పడకేసిన రియల్ ఎస్టేట్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబట్టే ప్రయత్నం చేస్తోంది. హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే ఆసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు
మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు ? అక్బరుద్దీన్ ఒవైసీ

# ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ మీటింగ్....ఫిక్స్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** బీఆర్ఎస్ ప్లీనరీ, సిల్వర్ జూబ్లీ వేడుకలకు సరైన వేదిక కోసం ఆ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, భట్టుపల్లి ప్రాంతాలను ఆ పార్టీ నాయకులు పరిశీలించగా.. రెండ్రోజుల కిందట మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ పేరు తెరమీదకు వచ్చింది.రాష్ట్ర రాజధాని, హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండటం, బహిరంగ సభ కోసం జన సమీకరణకు వీలుంటుందనే ఉద్దేశంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా భావిస్తుండగా.. తాజాగా ఆ లొకేషన్ మరో చోటుకు షిఫ్ట్ అయినట్లు తెలుస్తోంది.

పై మూడు ప్రాంతాలను కాదని, గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచన మేరకు బహిరంగ సభ నిర్వహణకు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిని సెలెక్ట్ చేసినట్లు చర్చ జరుగుతోందిఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఎల్కతుర్తి శివారులోని ఓపెన్ ల్యాండ్స్ ను పరిశీలించారు. అక్కడ సువిశాలమైన స్థలం ఉండటంతో దాదాపుగా ఎల్కతుర్తినే ఫైనల్ చేసేందుకు ఇక్కడి నేతలు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అక్కడ భూములున్న నేతల నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార పత్రాలు కూడా సేకరిస్తుండటంతో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలకు ఎల్కతుర్తి వేదిక కానుందనే ప్రచారం జోరందుకుంది.బీఆర్ఎస్ పార్టీ 2001 ఏప్రిల్ 27న ఏర్పడగా.. పార్టీ ఆవిర్భవించి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2021 నవంబర్ లో దీక్షా దివస్ రోజున వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు గులాబీ నేతలు కసరత్తు చేశారు. అప్పటికీ అధికారంలో ఉండటం, జన సమీకరణ ఈజీగా ఉంటుందనే ఉద్దేశంతో వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని ఎంపిక చేశారు.అక్కడున్న వ్యవసాయ పొలాలు, ఓపెన్ ల్యాండ్స్, వెంచర్లను చదును చేసి దాదాపు 15 లక్షల మందితో సభ నిర్వహించేందుకు కసరత్తు చేశారు. కానీ అక్కడి రైతులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసనలు చేపట్టారు. అయినా ఎలాగూ అధికారంలో ఉన్నామన్న ధైర్యంతో రైతుల నిరసనలను పట్టించుకోకుండా వారి భూములను బలవంతంగా సాఫ్ చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ చివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో 15 లక్షల మందితో నిర్వహించాలనుకున్న సభ కాస్త రద్దయ్యింది.

ఇప్పుడు పార్టీ 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభకు మరోసారి ప్లాన్ చేశారు. ఇందుకు మొదట వరంగల్ శివారు దేవన్నపేట ప్రాంతాన్నే పరిశీలించారు. కానీ గతంలో ఇక్కడి రైతుల నుంచి వ్యక్తమైన వ్యతిరేకత దృష్ట్యా ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు సమాచారం . అనంతరం వరంగల్ భట్టుపల్లి ప్రాంతాన్ని కూడా చూశారు. కానీ అక్కడ అంత పెద్ద సభ నిర్వహణ సాధ్యం కాదన్న ఉద్దేశంతో భట్టుపల్లిని కూడా క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది.దేవన్నపేట, భట్టుపల్లి అనంతరం గులాబీ దళపతి కేసీఆర్ ఘట్ కేసర్ పేరును తెరమీదకు తెచ్చారు. అక్కడి ఎమ్మెల్యే మల్లారెడ్డికి సమాచారం అందించి, సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. దీంతో ఘట్ కేసర్ ఫిక్స్ అయినట్టేనని అంతా అనుకున్నారు. కానీ కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడైన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ బాబు విజ్ఞప్తి మేరకు సభను ఘట్ కేసర్ నుంచి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తికి మార్చినట్లు తెలిసింది.ఎల్కతుర్తి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోనే ఉండటం, ఇక్కడ సభ సక్సెస్ అయితే తనకు కూడా ప్లస్ అవుతుందన్న ఉద్దేశంతో ఎల్కతుర్తిలోనే సభ నిర్వహించేందుకు వొడితెల సతీశ్ బాబు పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, మరికొందరు నేతలు ఎల్కతుర్తి, గోపాలపూర్, చింతలపల్లి పరిసర ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించారు.
ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల జంక్షన్ గా ఉండటం, జన సమీకరణ, బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ఎన్హెచ్ 563, ఎన్హెచ్ 765డీజీ రోడ్లతో మెరుగైన రవాణా సదుపాయం ఉంటుందన్న ఉద్దేశంతో దాదాపుగా ఎల్కతుర్తిని ఖరారు చేసినట్లు తెలిసింది.వరంగల్ లో గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా ఈసారి బీఆర్ఎస్ నేతలు పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ బహిరంగ సభకు ఎల్కతుర్తిని ప్రతిపాదించిన గులాబీ నేతలు ఇక్కడ భూములు ఉన్న రైతులు, బీఆర్ఎస్ నేతల నుంచి అంగీకార ఒప్పంద పత్రాలపై సంతకాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు బుధవారం కొంత మంది నుంచి సభ నిర్వహణకు స్థలం ఇచ్చేందుకు అంగీకార సంతకాలు తీసుకున్నారు.కాగా రాష్ట్రంలో బహిరంగ సభ నిర్వహణకు అనువైన ప్రదేశాల కోసం పరిశీలిస్తున్నామని, సభా వేదికను మాజీ సీఎం, గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ ఫైనల్ చేయాల్సి ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ నిర్ణయం తరువాతనే అధికారికంగా సభా వేదిక స్థలాన్ని ఖరారు చేసి, ప్రకటిస్తామని చెబుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితుల దృష్ట్యా సభను గ్రాండ్ చేయడంపై ఫోకస్ పెట్టిన మాజీ సీఎం కేసీఆర్.. తమ సత్తా చాటేందుకు ఏ ప్రాంతాన్ని బహిరంగ సభకు ఎంపిక చేస్తారో చూడాలి.

# ఆలయంలో దొంగలు పడ్డారు

ఖమ్మం మధిర మండలం సిరిపురం గ్రామంలో శివాలయంలో బుధవారం రాత్రి దొంగలు దేవాలయం తలుపులు పగలగొట్టి అమ్మవారి వెండి కిరీటం సీసీ కెమెరాలు హార్డ్ డిస్క్, హుండినుంచి 40 వేల రూపాయలు తీసుకెళ్లారు. ఉదయం యధావిధిగా అర్చకులు దేవాలయానికి వెళ్లి చూడగానే జరిగిన సంఘటన పోలీసులకు ఎండోమెంట్ అధికారులకు గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. విషయం అందుకున్న పోలీసులు ధర్నా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. హుండీ నుండి షుమారు 40 వేల రూపాయలు, మూలవిరాట్ అమ్మవారి వెండి కిరీటం 210 గ్రాములు . పోయినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు.

## ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం ...
## ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్

పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్. పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని తుగ్గలి, మద్దికేర, పత్తికొండ మండలాల నుండి వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కు వినతి పత్రాలు సమర్పించారు. గ్రామాలలోని వివిధ సమస్యలపై అర్జీలు రాసుకున్న ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను సకాలంలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ వేసవి కాలంలో పత్తికొండ నియోజకవర్గం లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. తాగునీటి పైప్లైన్ సరిగా లేక తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. అధికారులు రాబోయే పండుగ ను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు

# బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక దేహం

సికింద్రాబాద్.. ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక కాయాన్ని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సందర్శకుల అభిమానుల సందర్శనార్థం ఉంచారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాస్టర్లు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని అన్నారు. అనుమానాస్పద స్థితిలో ఆయన మృతి చెందడం క్రైస్తవ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. కొంతమంది మతోన్మాద శక్తులు ఆయనను హతమార్చాయని ఆరోపించారు. సువార్త చెప్పేందుకు వెళ్తున్న ఆయనపై దాడి చేసి హతమార్చి రహదారి ప్రమాదంగా చిత్రీకరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనల మూలంగా దేశంలో శాంతి భద్రతలు దెబ్బ తినడంతో పాటు క్రైస్తవులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. వెంటనే బాధ్యులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకొని పగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలుగు రాష్ట్రాల పాస్టర్లు డిమాండ్ చేశారు. అభిమానుల సందర్శన అనంతరం పర్యటమైదానంలోని సెయింట్ జాన్స్ సిమెట్రీలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# పదివేల మంది తో మరోసారి రామోజి ఫిల్మ్ సిటీనీ ముట్టడిస్తం సీపీఎం నేతలు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** రామోజీ ఫిల్మ్ సిటీని మరోసారి ముట్టడిస్తామని సీపీఎం నేతలు ప్రకటించారు. గురువారం ఉదయం పొల్కంపల్లి లో రామోజి యాజమాన్యం దిష్టి బొమ్మ దహనంచేసారు. బుధవారం రామోజి ఫిల్మ్ సిటీ శాంతి యుతంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చలో రామోజి ఫిల్మ్ సిటీ ముట్టడి చేసినా సీపీఎం నేతలు లను ఆరెస్ట్ లను నిరసిస్తూ గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పొల్కం పల్లి గ్రామంలో రామోజీ యాజమాన్యం దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా క్రితం పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలం చెందారు. రామోజీ యాజమాన్యం భూమిని కబ్జా చేసి చుట్టూ పెద్ద గోడలు కట్టి లబ్ధి దారులు రాకుండా అడ్డుకుంటుదని అన్నారు. ఈ రోజు అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతున్నమని అన్నారు.పోలీసులు రామోజీ యాజమాన్యం కు తొత్తులుగా వ్యవహరిస్తున్న రని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికలు ముందు గ్రామాల్లో ప్రచారం కోసం వచ్చిన సందర్భంగా ఫిల్మ్ సిటీ ఇంటి స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఎంఎల్ఏ నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎల్కా రాంచందర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



తాండూర్ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎల్కా రాంచందర్ అన్నారు.తాండూర్ ఐబీ లోని బీఆర్ఎస్ నాయకులు ఎల్కా రాంచదర్ ఆధ్వర్యంలో ఐబీ మసీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.

ఈ సందర్భంగా ఎల్కా రాంచందర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోడ సతీష్,దత్తత్రేయరావు,చంద్రశేఖర్, సత్యనారాయణ, చింటూ, తిరుపతి, డా. కుమార్, గట్టయ్య, అబూసాద్, ఇక్బాల్, రవూఫ్, అతేర్, లతీఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణ పోరాట వేదిక ఏర్పాటు




పెద్దపల్లిఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సంఘాలు, ,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లను నియామకం చేసుకున్నారు. ఇందులో ముడిమడుగుల మల్లన్న, మర్రి వెంకట స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, వెంకట మల్లయ్య, రాజమల్లయ్య, రామిళ్ల బాపు, జిన్నాం ప్రసాద్,లెనిన్, బాలసాని రాజయ్య, దండు అంజన్న, బాపన్న, సతీష్, కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య, శ్రీపతి రాజగోపాల్, టి.రత్నకుమార్, కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న, బొడ్డుపల్లి రవి, పులిపాక రవీందర్, వెల్తురు సదానందం, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ ఎంపిపిగా అనంతలక్ష్మి

కాకినాడ రూరల్ ఎంపీపీ ఎన్నికను ఎనిమిది మంది వైసీపీ ఎంపీటీసీ లు బహిష్కరించారు. గురువారం నాడు ఎమ్మెల్యే నానాజీ వైసీపీ నుంచి జనసేనలో చేరిన ఏడుగురు ఎంపీటీసీ లు, తమ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. కాకినాడ రూరల్ లో ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నికలు జరిగాయి. జనసేన ఎంపీటీసీ అనంతలక్ష్మి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

# మాకు దిష్టి తగిలింది – మల్లారెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం శాసనసభలో మాట్లాడారు. మల్లారెడ్డి మాట్లాడుతూ మా మేడ్చల్ నియోజవర్గానికి దిష్టి తగిలినట్లుంది. 61 గ్రామాలు పోయి అన్నీ మున్సిపాలిటీలు అయినయి. సేమ్ రిజర్వేషన్ ఉండాలి. దయచేసి మమ్మల్ని జీహెచ్ఎంసి లో కలపొద్దు అన్నారు.

# రామ్ చరణ్ సమున్నత స్థాయిలో నిలవాలి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ వెండి తెరపై కథానాయకుడిగా తనదైన శైలిని ఆవిష్కరిస్తున్న రామ్ చరణ్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామ్ చరణ్ కు మరిన్ని విజయాలు, ఆనందోత్సాహాలు ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తొలి చిత్రం నుంచీ ప్రతి అడుగులో ప్రేక్షకులను మెప్పిస్తూనే... ఎప్పటికప్పుడు నవ్యరీతిలో పాత్రలను ఎంచుకొంటున్నారు. మరో వైపు రామ్ చరణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయనలోని సామాజిక బాధ్యతను తెలియచేస్తున్నాయి. నటనలో విభిన్న శైలి చూపడం, పెద్దలపట్ల గౌరవ భావన, ఆధ్యాత్మిక చింతన, సమాజం పట్ల బాధ్యత... రామ్ చరణ్ ఎదుగుదలకు కచ్చితంగా దోహదం చేస్తాయి. సమున్నత స్థాయిలో నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## రమేష్ రెడ్డిపై టీడీపీ చర్యలు తీసుకోవాలి

తిరువూర మాజీ ఏం సి చైర్మన్ అల్వాల్ రమేష్ రెడ్డి పై టిడిపి అధిష్టానం చర్యలు తీసుకోకపోతే 48 గంటల్లో రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు హెచ్చరించారు. కొలికెపూడి మాట్లాడిన వార్తే మాట్లాడకపోయినా వార్తే. గిరిజన మహిళతో అసభ్యకరంగా మాట్లాడిన రమేష్ రెడ్డి పై ఎటువంటి చర్యలు టిడిపి అధిష్టానం ఎందుకు తీసుకోలేదని శ్రీనివాసరావు సూటిగా ప్రశ్నించారు. లోన్ కోసం ఒక అమ్మాయి ఫోన్ చేస్తే సమాజం సిగ్గుపడేలా అసభ్యకరంగా మాట్లాడారు. విజయవాడ ఎంపీ చిన్ని ఉన్నా రని రమేష్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. చిన్ని ఆఫీసులోని కిషోర్ కి నాలుగు ట్రాక్టర్లు, 50 లక్షలు ఇచ్చాను రమేష్ రెడ్డి అంటున్నా డు. నేను ఎంక్వయిరీ చేస్తే ఒక టాక్టర్ ఇచ్చిన మాట వాస్తవమే నని తేలింది. తిరువూరు నియోజకవర్గం లో మొదటిసారి అడుగు పెట్టినప్పుడు నన్ను ఆశీర్వదించింది ఈ గిరిజన గ్రామాలే. ఒక గిరిజన మహిళతో ఇంత అసభ్యంగా మాట్లాడిన రమేష్ రెడ్డి నాకు కనబడితే గుభ పలగొడతాను. గోపాలపురంలో మట్టి తోలే నాయకుడు పేరు రాసి దమ్ము ఉందా. ఇకనైనా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని అయన అన్నారు.

## నాణ్యమైన జీవన ప్రమాణాలతో అమరావతి

విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో స్వర్ణాంధ్ర 2047 సదస్సుకు మంత్రి నారాయణ ముజీఖ్య అతిథిగా హాజరైయారు.
మంత్రి మాట్లాడుతూ 2047 నాటికి మురికి వాడల రహిత నగరంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. విజన్ 2047 లో పది సూత్రాల అమలు తో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందించాలనేది సీఎం లక్ష్యం. దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే నాటికి రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్యమైన అభివృద్ధి నమూనాగా రూపొందిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు విజన్ 2047 ను రూపొందించారు. విజన్ 2047 లో కీలక అంశంగా అమరావతి కూడా ఉందని అన్నారు.
అమరావతి కేవలం మౌలిక వసతుల ప్రాజెక్ట్ మాత్రమే కాదు...నాణ్యమైన జీవన ప్రమాణాలు ఉండేలా డిజైన్ చేశాం.పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో అర్బన్ డెవలప్మెంట్ కేటాయించడం ఎంతో ముఖ్యమైన అంశం. కేంద్ర నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.ఆర్థిక వనరుల వినియోగం ద్వారా పట్టణాల అభివృద్ధికి ప్లానర్ లు,ఆర్కిటెక్ట్ లు సహకారం అందించాలని అన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ కు ఘన నివాళి అర్పించిన క్రిష్టియన్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**పాస్టర్ ప్రవీణ్ కు క్రిష్టియన్లు ఘననివాళులర్పించారు. పాస్టర్ ప్రవీణ్ మృతి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తుంది. ప్రమాద వశాత్తు జరిగినట్లుగా, రోడ్డు ప్రమాదంలోనే ఆయన తీవ్రంగా గాయపడి మరణించినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో స్పష్టం అయింది. పోలీసులు కుట్ర కోణం ఏమీ లేదంటున్నారు. మరోవైపు క్రైస్తవ సంఘాలు ప్రముఖులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం విచారణ కు ఆదేశించినట్లు ప్రకటించింది.

# తిరుపతి పార్లమెంటు రహదారి సమస్యలకి పరిష్కారం చూపండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తిరుపతి ఎంపీ గురుమూర్తి బేటీ
### త్వరలోనే తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం గడ్కరీ హామీ



తిరుపతి పార్లమెంటు పరిధిలోని జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యలు, ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖా మాత్యులు నితిన్ గడ్కరీతో బేటీ అయ్యారు.
ఈ సందర్భంగా నాయుడుపేట, తూర్పు కనుపూరు జాతీయ రహదారి -71లో ప్యాకేజ్ 4, వరగలి క్రాస్, తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ ప్యాకేజ్ 2లో సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు మంజూరు చేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ కోరారు. ఈ రహదారుల్లో రూపొందించిన అండర్ పాస్ ల డిజైన్ కారణంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పొలాలలో రహదారులు నిర్మిస్తున్నందున వారికి కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. రైతులు ప్రదానంగా రహదారికి ఒక వైపు నుంచి మరో వైపుకు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలిచేందుకు, వ్యవసాయ సామగ్రిని తీసుకెళ్లేందుకు అనువుగా సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు అవసరం అని ఆయనకి వివరించారు. ఆయా ప్రాంతాలలో రైతులు చేపట్టిన ఆంధోళన కార్యక్రమాల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సర్వీసు రోడ్లు, అండర్ పాస్ లు కావాలని రైతులు అందించిన వినతి పత్రాలతోపాటుగా సమగ్రమైన వివరాలను ఆయనకు అందజేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ ఈ రహదారులకు సంబందించి మరోసారి పరిశీలన చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని అదికారులను ఆదేశించారు.
తిరుపతి ఇంట్రా మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా డిజైన్ లలో స్వల్ప మార్పుల కారణంగా ఆలస్యమైనదని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారని ఎంపీ తెలియజేశారు.
రేణిగుంట, నాయుడుపేట మధ్య జాతీయ రహదారిపై నుండి సర్వీసు రోడ్లకు ప్రవేశం లేదని, ప్రస్తుత డిజైన్ స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉందని ఆయనకి వివరించారు. అలాగే ఈ రహదారిపై శ్రీకాళహస్తి నుండి ముచ్చువోలు, వెంకటగిరిల రోడ్డును కలిపేందుకు యాక్సెస్ రోడ్డు, చావలి నుండి గుర్రపుతోట జంక్షన్ వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ, చిల్లకూరు నుండి గుర్రపుతోట వరకు సర్వీస్ రోడ్డు విస్తరణ చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని అభ్యర్ధించారు.

# నానికి గుండె సంబంధిత సమస్యలు



విజయవాడ మాజీ మంత్రి, గుడివాడ మాజీ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వర్రావు(నాని)కి హృద్రోగ సమస్యలున్నాయని వైద్యులు నిర్ధారించారు. కొన్నిరోజులుగా వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయనికి గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఆపరేషన్యూడా చేయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారని గుడువాడ వైకాపా నేత దుక్కిపాటి శశి భూషన్ వెల్లడించారు. బంధువులు, సన్నిహితులు, గుడివాడలో పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో కొడాలి నాని ఈ విషయాన్ని మాకు వెల్లడించలేదు. మాజీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వైయస్.జగన్మోహన్రెడ్డి డాక్టర్లతో మాట్లాడి, నానికి ఉన్న అనారోగ్యంపై వాకబు చేయడంవల్ల, నానికి హృద్రోగ సమస్యలున్నట్టుగా మాకు తెలిసింది. ఈ విషయం తెలియక నిన్న మీడియా మిత్రులకు ప్రకటన విడుదలచేశాను. కొడాలి నానికి అందిస్తున్న చికిత్స విజయవంతం కావాలని, వెంటనే కోలుకోవాలని ఆయన సన్నిహితులు, గుడివాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారని అన్నారు.

## హిందూ ధర్మంపై మాట్లాడే హక్కు పవన్కు లేదు: జగన్



హిందూ ధర్మం, ఆలయాల పరిరక్షణపై మాట్లాడే హక్కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చేస్తుంటే పవన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఎక్స్లో మండిపడ్డారు. 'ఆలయాల పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధి కూటమి సర్కారుకు లేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాశీనాయన క్షేత్రాన్ని కూలుస్తోంది. ఆ ఆలయ అభివృద్ధికి వైసీపీ సర్కార్ ఎంతో కృషి చేసింది' అని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



చిలకలూరిపేట పల్నాడుజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ప్రకాశం జిల్లాకు చెందిన ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. కొనకనమిట్ల మండలం సిద్దవరంకు చెందిన చప్పిడి రమేష్ బాబు, చినబాబులు మోటారు సైకిలుపై విజయవాడకు వెళ్తున్న సమయంలో చిలకలూరిపేట ఫ్లై ఓవర్ వద్ద లారీని మోటారు సైకిల్ ఢీకొంది. ఘటనలో చప్పిడి రమేష్ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. చినబాబులు తీవ్రగాయాలు అయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.




# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది

### సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి
### నారాయణవనం మండలంలో సీసీ రోడ్డు, అంగన్ వాడీ భవనం ప్రారంభం

తమ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం స్పష్టం చేశారు.గురువారం నారాయణవనం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటనకు జనం అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు.ఉదయం 10 గంటలకు కశింమిట్ట సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం, అభివృద్ధి వైపు ముందుకెళ్తుందన్నారు.
ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో ఎక్కువగా సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, గోకులం షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తూ పురోగతి సాధిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.
భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం నారాయణవనం మండల కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ శ్రీ కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పి గోవిందస్వామి, మాజీ నెడ్ నారాయణవనం మాజీ సర్పంచ్ కె ఎస్ రవి, సర్పంచ్ కేజీ శారదమ్మ, గణేషన్, వైస్ ఎంపీపీ శివశంకర్, పిఆర్ డిఈ, ఎంపీడీవో గుణశేఖర్, తహశీల్దార్, పిఆర్ ఏఈ నరేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుకన్య, అంగన్వాడి, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబమ్మ, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలని గంగాధరలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలోజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ,ఎస్టి,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి,ముద్దం నగేష్, ఆనంద్,సాయి గౌడ్,రాజేశం, మ్యాక వినోద్,కరిం, మంత్రి మహేందర్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ పోరాట వేదిక ఏర్పాటు




పెద్దపల్లి ప్రతినిధి:ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సంఘాలు, ,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లను నియామకం చేసుకున్నారు. ఇందులో ముడిమడుగుల మల్లన్న, మద్రి వెంకట స్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్, వెంకట మల్లయ్య, రాజమల్లయ్య, రామిళ్ల బాపు, జిన్నాం ప్రసాద్,లెనిన్, బాలసాని రాజయ్య, దండు అంజన్న, బాపన్న, సతీష్, కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య, శ్రీపతి రాజగోపాల్, టి.రత్నకుమార్, కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న, బొడ్డుపల్లి రవి, పులిపాక రవీందర్, వెల్తురు సదానందం, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం.. గోన

-: వర్గీకరణతో మాల. మాదిగలకు నష్టం.

-: రాజకీయ పబ్బం కోసం వర్గీకరణ

-: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోన.. నాగరాజు



నందికొట్కూరు ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణతో మాల మాదిగలకు నష్టం తప్ప ఏ ప్రయోజనం లేదని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు తెలిపారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ కార్యాలయాన్ని రాయలసీమ గౌరవ అధ్యక్షులు చెరుకూరి అశోక రత్నం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అత్యుత్సాహం ప్రదర్శించి టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితులలోని ఒక వర్గానికి దగ్గరయ్యారని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశంలోనే 1200 కులాలు అస్పృశ్యత ,అంటరానితనం అనుభవిస్తున్న వారందరినీ ఒకే వేదికపై తెచ్చి వారికి ఆర్థిక, రాజకీయ ,ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందుపరిచారన్నారు. అయితే వీటిని విడదీయడానికి గాని చేర్చడానికి గాని వీలు లేదని రాజ్యాంగం లోని 341 అధికరణ ద్వారా గట్టిగా నొక్కి చెప్పబడింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాలలు అధికంగా ఉన్నారని వర్గీకరణ వల్ల మాలలకు జరిగిన నష్టం ఏమీ లేదని అయితే దీనివల్ల మాదిగలే అధికంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ రాజకీయాలకు దళితులను వర్గీకరణ పేరుతో వేరు చేయడం తప్ప ఒరిగింది ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అధికార పార్టీలు రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ చేశారని వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. మాలలంతా ఐక్యంగా జేఏసీ ఆధ్వర్యంలో జరిగే వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో పాల్గొని మాలలు సత్తా చూపించాలని చెరుకూరి అశోక్ రత్నం పిలుపునిచ్చారు ఈ. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తమ్మడపల్లె ఏసేపు, పబ్బతి శివప్రసాద్, డాక్టర్ రాజు, విశ్రాంత ఎస్సై పెరుమాళ్ళ జాన్, డాక్టర్ నల్లమల్ల ఎర్రన్న ,పాలమద్రి నాగరాజు, శీను పుల్లన్న, మేకల సుధాకర్ బీరయ్య , నక్క మల్లయ్య, అరె రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ట్రస్ట్ లు, స్కీమ్ లకు విరాళాలు వెల్లువ

తిరుమల టీటీడీ కి చెందిన వివిధ ట్రస్టులకు రూ. 2.45 కోట్ల విరాళాలు చేకూరాయి. చెన్నైకి చెందిన జినేశ్వర్(న్యూ) వెంచర్స్ సంస్థ రూ కోటి, శ్రీలంక కు చెందిన ఒక దాత ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ 1 కోటి విరాళం అందించారు. నోయిడాలోని పసిఫిక్ బీపీఓ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 45 లక్షలను విరాళం అందించింది. విరాళం డీడీలను శ్రీవారి ఆలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి దాతలు అందజేసారు. గడిచిన 10 రోజుల్లో రూ 30 కోట్లకు పైగా టీటీడీ కి విరాళాలు అందాయి.

## ట్యాంకర్, లారీ ఢీ ఒకరు మృతి

జనగామస్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లులో రోడ్డు ప్రమాదం జరిగింది. వాటర్ ట్యాంకర్ ను ఇసుక లారీ ఢీకొట్టింది. ఘటనలో మొక్కలకు నీళ్లు పోస్తున్న వాచర్ బండ హరీష్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యాంకర్ డ్రైవర్ బెజ్జం రమేష్ (35) కు స్వల్ప గాయాలు అయ్యాయి. జాతీయ రహదారిపై చెట్లకు నీళ్లు పోసేందుకు వాటర్ ట్యాంకర్ వచ్చింది. లారీ కి వాటర్ ట్యాంకర్ కి మధ్యలో వాటర మృతదేహం ఇరుక్కుంది. ట్యాంకర్ రోడ్డు మద్యలో వుండడమే ప్రమాదానికి కారణం. మృతుడు మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు.

## భద్రాచలం కొత్త డిజైన్స్ రెడీ...

ఖమ్మం, మార్చి 27భద్రాచలం ఆలయ నూతన డిజైన్లు విడుదల అయ్యాయి. ఈ డిజైన్లు ఆకట్టుకునేలా ఉన్నాయని భక్తులు అంటున్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి గత బీఆర్ఎస్ సర్కార్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఆనంద్‌సాయి కొన్ని డిజైన్లను రూపొందించారు. ఆలయ అభివృద్ధిపై ఈ కొత్త డిజైన్లను ప్రభుత్వం విడుదల చేసింది.మాడ వీధుల విస్తరణ, ఇతర పనులకు ప్రభుత్వం రూ.60 కోట్లను మంజూరు చేసింది. మాడ వీధుల విస్తరణలో భాగంగా ఇళ్లు, భూములను కోల్పోతున్న వారిని రెవెన్యూ, దేవస్థానం అధికారులు గుర్తించగా.. 45 మందికి రూ.34 కోట్లు పరిహారం అందించాల్సి ఉంది.సీతారాముల కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అధికారులు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే వివరాల గురించి సీఎం రేవంత్ ఆరా తీశారు. నష్టపరిహారం విడుదల కావాల్సి ఉందని మంత్రి తుమ్మల చెప్పారు.

## పాస్టర్ ప్రవీణ్ ది పొలిటికల్ హత్య

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సికింద్రాబాద్ లోని క్లాక్ టవర్ వద్ద పాస్టర్ ప్రవీణ్ మృతదేహానికి ప్రజాశాంతి పార్టీ అధినేత కే ఏ పాల్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఎస్పీ, అడిషనల్ ఎస్పి టిఎస్పి సీఐలతో మాట్లాడాను. వారంతా మాట్లాడినవి అబద్ధాలే అని అన్నారు. 38గంటలు దైవజనులను టెర్రరిస్టులాగా చూస్తూ లాటి చార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక దైవజనుని ఇంత కిరాతకంగా చంపిన వారిని విడిచిపెట్టి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనని చూపించాలని ప్రయత్నిస్తున్న పోలీసుల చేతగాని తనం అని అన్నారు. 36 గంటలు ఒక మనిషి మృతి చెందతే పోస్టుమార్టం చేయకుండా ఉంటారా. క్రైమ్ సీన్లు విడవకుండా చూడాల్సిన బాధ్యత లేదా అన్నారు. 24 గంటలుగా ఇన్వెస్టిగేషన్ సరిగా చేయలేకపోవడం శోచనీయమని అన్నారు. సుమోటో కింద కేసు తీసుకొని దర్యాప్తు జరిపాలని క్రైమ్ సీన్ ప్రొటెక్ట్ చేసి ఇవన్నీ కోర్టులో దాఖలు చేయనునట్లు తెలిపారు. ఏపీ ఆంధ్రప్రదేశ్లో మోడీ గవర్నమెంట్ ఆదాయంలో స్టీల్ ప్లాంట్ అమ్ముకుంటుంటే ఆపాలని ఆర్డర్ తీసుకోవచ్చానా లేదా అని గుర్తు చేశారు. సుప్రీంకోర్టులో రాజకీయ నాయకులు సెలబ్రేట్ ల మీద బెట్టింగ్ యాప్ ల ద్వారా 500 మిలియన్ల 50 కోట్ల యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని సరైన న్యాయం జరిగేలా చూడాలని సుప్రీంకోర్టు ఏపీ హైకోర్టులను పిటిషన్లువేశానని అన్నారు. ప్రవీణ్ పాస్టర్ ను దారుణంగా చంపిన పట్టించుకున్న వారు ఎవరు లేరని 70 శాతం దైవజనులు ఆయనను మృతదేహాన్ని తీసుకువెళ్లాలని ఎస్పీతో అన్నట్లు చెప్పడం దారుణం అన్నారు. ఆ దేశంలో అదే సమయంలో లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు కొంతమంది దైవజనుల మధ్య ఐక్యత లేకపోవడమే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. ఐక్యతతో ముందుకు వెళ్తే ఇలాంటి ఘటన పునరావృతం కావాని అన్నారు. మణిపూర్ లో ఎంతోమంది మరణాలు జరిగిన న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా న్యాయం జరగకపోతే తెలంగాణ గాంధీ ఆసుపత్రిలో రి పోస్టుమార్టం చేయించడానికి పోరాడతానని అన్నారు. మణుగూరులో వేలమందిని చంపేస్తే న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లి పూర్తి విచారణ జరిపాలని పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ప్రతి మరణానికి న్యాయం జరిగిందని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రైన్ పాస్టర్ ది హత్య అని నిరూపించడానికి పూర్తి విచారణ జరపాలని పోస్టుమార్టం నివేదిక వెల్లడించాలన్నారు. ప్రవీణ్ పాస్టర్ హత్య కేవలం పొలిటికల్ డ్రామా హత్యా అని అన్నారు. ప్రవీణ్ పగడాల లాంటి హత్యలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## పదవ తరగతి పరీక్ష పత్రం లీక్ కేసులో ఆరుగురు అరెస్టు మరో ఇద్దరు పరారీ

కామారెడ్డి పదో తరగతి పరీక్షల్లో ప్రశ్నల లీకేజీ పై దర్యాప్తు వేగవంతం చేసారు. జుక్కల్ జెడ్పి హై స్కూల్ ఘటనపై పోలీసుల సీరియస్ అయ్యారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లడుతూ తొమ్మిది మంది పై కేసు నమోదు అయింది. ఆరుగురు అరెస్ట్ అయ్యారు. పరారీ లో మరో ముగ్గురు వున్నారు. సోషల్ మీడియా లో ప్రశ్నలను ఇద్దరు యూట్యూబర్లు వైరల్ చేసారని అన్నారు.

## ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హత

**వరంగల్, ప్రజాబలం ప్రతినిధి మార్చి 27,** తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మె?దలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చూట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మె?దలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు.అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.కాగా, తెలంగాణలో మె?త్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.

## కాంగ్రెస్ పార్టీలో మరోసారి భగ్గుమన్న వర్గపోరు

గద్వాల జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో గద్వాల్ ఇన్ ఛార్జ్ సరిత మరోసారి అసంతృప్తి గళం వినిపించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంపత్ ప్రసంగాన్ని సరిత వర్గీయులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేరిక సమయంలో సమన్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆవు ముందు భాగం మాకు, వెనక భాగం వాళ్లకు ఇచ్చారు. మేత మేము వేస్తున్నాం.. పాలు వాళ్ళు తీసుకుంటున్నారు. రోజుకో కార్యకర్త మీద కేసు అవుతుంది.. పోలీసులు మాకు స్పందించరు. మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నామో లేమో అర్థం కావట్లేదు. మేము ఏం మొహం పెట్టుకుని ఊర్లలో తిరగాలి. మా కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి. 15 నెలలు ఓపిక పట్టినం.. ఇంకెన్ని రోజులు ఓపిక పట్టాలని గద్వాల్ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ సరిత అన్నారు.

## భవనం కూలిన ఘటన మృతుల బంధువుల అందోళన

భద్రాచలంలో భవనం కూలిన ఘటనలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. మృతులు ఉపేందర్, చల్లా కామేష్గా గుర్తించారుర. శిథిలాల కింద ఉపేందర్ మృతదేహం లభించింది. మృతదేహాన్ని బయటకు తీసేందుకు రెస్క్యూటీమ్ యత్నం చేసింది. భద్రాచలంలో బాధిత కుటుంబ సభ్యుల ఆందోళనకు దిగారు. బ్రిడ్జి సెంటర్లో రోడ్డుపై బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పోలీసులతో వాగ్వాదం జరగడంతో పలువురిని అరెస్ట్ చేసారు. ..

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

**బాలానగర్ ప్రజాబలం ప్రతినిధి** బాచుపల్లి పియస్ పరిదిలోని ప్రగతినగర్ లో ఈనెల 23న జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. నీరిష అనే మహిళ ఇంట్లో తెల్లవారుజామున ఇంటితాళాలు పగలకొట్టి 25 తులాల బంగారం, 15తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. నీరిష పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేసారు. మహమ్మద్ నాజర్(35) అనే దొంగను అదుపులోకి తీసుకుని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మహమ్మద్ నాజర్(35)కి సహకరించిని భాదితురాలు నీరిష ఇంట్లో దొంగతనం చేయించిన నీరిష ఫ్రెండ్ శోభారాణి పై సైతం కేసు నమోదు అయింది. రికవరీ చేసిన సొత్తువిలువ 25లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మహమ్మద్ నాజర్(35) రిమాండ్ కి తరలించారు. గతంలో ఓ మర్డర్ కేసు,పిడియాక్ట్ తో పాటు 6కేసులలో నిందితుడని పోలీసులు

## సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27** : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్కుమార్ అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సి. ఈ.ఓ.దివ్య దేవరాజన్తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐ.కె.పి. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు,యూనిక్ డిజేబులిటీ ఐ.డి.కార్డుల జారీ, దివ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, మరణించిన వృద్ధాప్య పింఛన్దారుల స్థానములో స్పౌజ్లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీకై కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కొరకు ఐ.కె.పి.ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గతంలో ఐ.కె.పి. ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్ పెండింగ్ ఉన్న ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని,కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన గన్నీ సంచులను అందించాలని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ ఐ.డి. కార్డుల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ను అభినందించారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి సహాయ ఉపకరణాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించినట్లయితే వారి స్పౌజ్లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో డెత్ మార్కింగ్,పర్మనెంట్ మైగ్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో భాగంగా కుటుంబ పెద్ద మరణించినట్లయితే 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని,ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వహించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు.మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ చేసేందుకు అవకాశం కల్పించాలని,వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే విధంగా ప్రతి మండలంలో ఒక రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రమాద భీమా అవకాశం కల్పించడం జరిగిందని, సంబంధిత పత్రాలు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐ.కె.పి.ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ ప్రక్రియలో ప్రజలందరికీ తెలిసే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిఆరు. సదరం క్యాంపుల నిర్వహణ,పరికరాలు సమకూర్చడం చర్యలతో పాటు దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసే విధంగా స్వయం సహాయక సంఘాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు / సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుంబానికి భీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ,ఎల్.డి.ఎం. తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27** : దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ,అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య,అలింకో సంస్థ ప్రతినిధులు డాక్టర్ రంజిత్ రెడ్డి,రిషిగుప్తాలతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉ పకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించాలని, అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగవైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగాడని, దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచాడని,సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. కొంత మంది 70 నుండి 90 శాతం వరకు అంధత్వం కలిగి ఉంటారని,అటువంటి వారికి కంటి లెన్స్ లు అందించి కంటి చూపు మెరుగుపర్చవచ్చని తెలిపారు.చెవుటి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.దివ్యాంగత్వం ఉన్న వారు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేస్తూ సాధారణ ప్రజల లాగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని,పుట్టిన పిల్లలలో ఏమైనా దివ్యాంగ లోపాలు గుర్తించినప్పుడు చిన్నతనం నుండి వారికి ప్రత్యేక అవసరాలను అందించాలని తెలిపారు. ఎంతటి సమస్య ఎదురైనా ముందడుగు వేయాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అధైర్యపడకుండా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. సైనికులుగా పని చేసి ప్రమాదాలలో కాలు, చేతులు కోల్పోయిన వారికి రోబోటిక్ అవయవాలు ఏర్పాటు చేయడంతో వారు అందరిలా సాధారణ జీవితం గడుపుతారని, ఏ సందర్భంలోను ధైర్యాన్ని కోల్పోకూడదని తెలిపారు. అలింకో సంస్థ ద్వారా 17 లక్షల 50 వేల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, బ్రెయిలీ కిట్లు,సి.పి. చైర్లు మొత్తం 215 ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, దివ్యాంగత్వం ఉన్న వారు సహాయ ఉపకరణాల ద్వారా సామాన్య జీవితం గడపవచ్చని తెలిపారు. శిబిరంలో సహాయ ఉపకరణాలు పొందిన వారు వాటిని ఉపయోగించే విధానంపై శిక్షణ పొందాలని, సంబంధిత పరికరాలలో ఏమైనా సమస్య తలెత్తినట్లయితే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, భోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27 :** జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పోస్టుల భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీశ్రజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బస్తీ దవాఖానాల యందు మెడికల్ ఆఫీసర్ (1), స్టాఫ్ నర్స్ (1), సహాయ సిబ్బంది (2), చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్.సి.డి. విభాగం నందు స్టాఫ్ నర్స్ (1) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు కార్యాలయ పనివేళలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, వివరాలను జిల్లా అధికారిక వెబ్సైట్ https://mancherial.telangana.gov.in లో సంప్రదించాలని తెలిపారు.

## కాయకల్ప బృందం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి సందర్శన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున ఘనపూర్ ఆసుపత్రికి చెందిన వైద్య బృందం డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను మరియు ఆసుపత్రి పరిశుభ్రత గురించి తెలుసుకున్నారు. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి గత మూడు సంవత్సరాలుగా ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందుతూ వస్తున్నది. ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో మార్కులు వస్తాయని ఆశిస్తున్నామని ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్యులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిల్, డాక్టర్ చారి, డాక్టర్ సుభాషిని, నర్సింగ్ సూపర్డెంట్ శ్రీమతి అంజమ్మ, సుందరి, విజయలక్ష్మి, సంజిత, బ్లోసం, ఝాన్సీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కేసుల ఉచ్చులో మాజీలు

హైదరాబాద్, మార్చి 27, కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని 2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పేయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




**సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 27(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/గురువారం నాడు సదాశివపేట పట్టణంలో ని ముర్షద్ దర్గా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, సదాశివపేట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ,సదాశివపేట మండల అధ్యక్షులు సిద్ధన్న, మాజీ కౌన్సిలర్ లు ప్రసన్న శంకర్ గౌడ్, నాగరాజుగౌడ్, గుండు రవి , బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వీరన్న స్వామి, రఘు, మైనర్టి నాయకులు మాజీ కౌన్సిలర్ వాజిద్,చోటు బాయ్, సజ్జి, వసీం, వాజిద్, సాబీర్, షకీల్, నౌషీద్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు

## మొదలైన న్యాయవాదుల నామినేషన్ పర్వం



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో అతి పెద్దదైనా కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025-2026 సంవత్సరానికి జరగనున్న ఎన్నిక లలో భాగంగా బుధవారం న్యాయవాదుల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. కరీంనగర్ బార్ అసోసియేషన్ హల్ లో ఎన్నికల అధికారి కాసుగంటి మాధవ రావు వివిధ పోస్ట్ లకు న్యాయవాదుల నుండి నామినేషన్ లను స్వీకరించారు. అందులో భాగంగా గురువారం వైస్ ప్రెసిడెంటు పదవి కి గాను కొత్త ప్రకాశ్ నామినేషన్ దాఖలు చేశారు. అతని వెంట సీనియర్ న్యాయవాదులు జి విలాస్ రావు, సుధగోని జనార్ధన్ గౌడ్ , తోటపెల్లి హరి ప్రసాద్ రావు, కొత్త నర్సింహా రెడ్డి, సుధీర్ కుమార్, కొత్తకొండ పర్శురామ్, ముని వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, బి వేణు , కృష్ణ, పి శ్రీదర్, శ్రీకాంత్ , బి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం నామినేషన్ స్వీకరణ కు అఖరు రోజు అని ఎన్నికల అధికారి మాధవ రావు తెలిపారు.

# చట్ట ప్రకారం తెలుపకుండా పెంచిన ఆస్తి పన్ను.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 27 మార్చి 2025**గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున మణికొండ పరిధి లోని లక్ష్మీ నగర్ కాలనీ స్థానికులను కలువడం జరిగినది. ఈ సందర్భంగా వారు తెలిపిన ప్రధాన సమస్యలు: ఇక్కడ స్థానికంగా ఉన్న తారా కిచెన్ కి విచ్చేసిన సందర్శకుల కామెంట్ ప్రకారం జి.హెచ్.ఎం.సి కంటే రెండు రెట్లు అధికంగా మణికొండ మున్సిపాలిటీలో ఇంటి ఆస్తి పన్ను చెల్లిస్తున్నప్పటికీ స్తానికముగా సరైన రోడ్లు, మంచినీరు లేకపోవడం ట్రాఫిక్ సమస్యలతో సతమత మవుతున్నామని తెలియజేశారు. ఇంటి పన్ను విషయమై పెద్దల వద్ద నుండి సేకరించిన అభిప్రాయం ప్రకారం 1 ఏప్రిల్ 2024 నుంచి 26 జనవరి 2025 వరకు జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో కానీ ఇతరత్రా సంబంధిత విషయాలపై జరిగిన చర్చలలో కానీ ఆస్తి పన్ను పెంచుతున్న విషయం అసలు చర్చకు రాలేదని తెలసినది, మునిసిపల్ చట్ట ప్రకారం ఆస్తి పన్ను పెంచే ముందు నోటీసు/ఇతరత్రా ద్వారా ప్రజలకు తెలియ పరుచవలసిని అవసరం ఉన్నను ఎవరికి చెప్పా పెట్టకుండా కొంతమందికి పెంచి కొంతమందికి పెంచక పోవడం ఏమిటని స్థానికులు విడ్డురపోతున్నారు. సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా వర్షాకాలంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రోడ్ నెంబర్ 9 లో ఉన్న ఇండ్లను వర్షపు నీరు ముంచెత్తుతోందనీ కావున ఈ కాలనీకి పూర్తిస్థాయి



డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. 132 కెవి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నుంచి అంజలి గార్డెన్స్ మీదుగా పుప్పాలగూడ మెయిన్ రోడ్డు వరకు టీం ఫోర్ బహుళ అంతస్తు సముదాయం వారు వేసిన డ్రైనేజీ లైన్ కారణంగా ఇప్పటికి నాలుగు సార్లు రోడ్డు పాడైందని. ఈ రోడ్డును కేవలం ప్యాచ్ వర్క్ లతో కాకుండా పూర్తిస్థాయిలో నిర్మించాలని మరియు వర్షాకాలంలో ఆ బహుళ సముదాయం నుంచి వచ్చే నీరుని రోడ్డుపైకి వదలకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పై విషయాలపై సదరు అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, దిలీప్, కిరణ్ యాలాల, రాజేంద్ర ప్రసాద్, బాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బాలాజీ, తిరుపతి, నారాయణ రాజు, బంగారు బాబు, కార్తీక్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాబలం ఉప్పల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27:నాచారం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏర్పాటు అయ్యింది. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ అధ్వర్యంలో అధ్యక్షుడిగా శ్రీరామ్ (బండల)సత్యనారాయణ ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారిగా ఏగిన భాస్కర్, ఉపాధ్యక్షుడుగా పుల్లూరి లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా గుండా మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిశాల లింగం, ముఖ్య సలహాదారులుగా డా. రమేష్, సకినాల రమేష్, బెలిదే బాలకృష్ణ, బచ్చు మోహన్, దారం శ్రీశైలం లను ఎన్నుకోగా సభ్యులు గా గంప చంద్ర శేఖర్, గోవింద సురేష్, నీలా సంతోష్, నల్లూరి సూర్యనారాయణ, గుజ్జా శశికాంత్, గౌరీశెట్టి నరేందర్, కాల్వ సంగమేశ్వర, పసుమతి రవి కుమార్, శ్రీకాకుళ శ్రవణ్ కుమార్, కొత్తమాసు శ్రీనివాస్, భీమవరపు సందీప్, కూకట్ల అనిల్ కుమార్ లు ఎన్నికయ్యారు. పిఆర్వో గా ఆకుతోట హరీష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాచారం మహంకాళి దేవాలయం లో ప్రధాన అర్చకులు వేదపండితులు వేదాంతం నరసింహమూర్తి చే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడంతో పాటు పంచాంగాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి చేతివాటం

## పంచాయతీ బడ్జెట్ పేరుతో లక్షల రూపాయలు స్వాహ

### ప్రజాబలం ప్రత్యేక కథనం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 27(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అన్నారు పెద్దలు,కాని చెట్టుకొమ్మ చిగురును మేక మేసినట్లు ప్రజలు కట్టిన సొమ్మును అన్యాయంగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు మింగుతూ అవినీతిలో మా సత్తా చూడండి అనేలా వ్యవహరిస్తున్నారు,వివరాలలోకి వెళితే మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతివాటం చూపిస్తూ గ్రామ బడ్జెట్ లక్షలలో మింగుతుంది అని ఆరోపించారు,గ్రామానికి సర్పంచ్,పాలకవర్గం లేకపోవటంతో ఒంటెద్దు పోకడతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ పంచాయతీ కార్యదర్శి పలు పనులలో వందల రూపాయల బిల్లులను వేలలో,వేల రూపాయల బిల్లులను లక్షల రూపాయలలో బిల్లులు చూపిస్తూ గ్రామ బడ్జెట్ కు తూట్లు పొడుస్తుందని,విద్యుత్ దీపాలు,బోర్లు, నీటి పంపులు,పశువుల నీటి తొట్టిలు,రోడ్డుకు కంకర,పారిశుధ్యం,బన్యర్లు,గురువారం జరిగే సంత(అంగడి) అభివృధి అని ఇలా ఆనేక రకాల పనులు వేల రూపాయలతో చేస్తు లక్షల కొద్ది రూపాయలు బిల్లులు పెడుతూ ఆదాయానికి గండి కొడుతుందని విలేకరులకు సంచారం ఇవ్వగా ' ప్రజాబలం జిల్లా ప్రతినిధి' వెళ్ళగా పొంతనలేని సమాధానం ఇస్తూ ఇష్టానుసరంగా మాట్లాడుతూ మీకు చెప్పాల్సిన అవసరం లేదు అంటూ ఎదురు దాడిగి దిగింది,గతంలో గ్రామ ప్రజలు జిల్లా కలెక్టరుకు పిర్యాదు చేసిన జిల్లా స్థాయి అధికారులు మందలించిన తీరు మరకపోవటంతో గ్రామ ప్రజలు తల పట్టుకుంటున్నారు, ఇలాంటి అవినీతి కార్యదర్శి మన గ్రామానికి వద్దు అంటూ గుసగుసలాడుతున్నారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి అవినీతి కార్యదర్శి పై తాగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కు రుణపడి ఉంటాం
## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి సదానందం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 27:**చెన్నూరు ఎమ్మెల్యే వివేక వెంకట స్వామికి రుణపడి ఉంటామని అభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్, యాదవ సంఘం నాయకులు బండి సదానందం యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్ లోని మారుతి నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ తరఫున భక్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఆలయానికి వెళ్లే దారిలో చెట్లు వృక్షాలు పెరిగి పెద్దవి కావడంతో ఇబ్బందిగా మారిందని ఎమ్మెల్యే చెప్పడంతోనే వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కు చెప్పి తొలగించాలని భక్తులకు ఇబ్బంది కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారన్నారు. వెంటనే వాహనాలు వెళ్లే విధంగా ర్యాంపు కూడా ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. చంద్రుడు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని అతనిపై ఎవరు విమర్శలు చేసిన సహించేది లేదని హెచ్చరించారు ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్యేగా వివేక్ నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ పై ప్రత్యేక సమావేశం.
## వేములవాడలో పట్టణ, అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం రోజున వేములవాడ పట్టణంలో జై బాబు, జై భీమ్, జై సాన్విధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎండీఆవేజ్, పట్టణ కోఆర్డినేటర్ చంద్రకళ, అర్బన్ కోఆర్డినేటర్ దొబ్బేటి నరసయ్య, పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈనెల 29న నిర్వహించే పాదయాత్ర కోసం వేములవాడ పట్టణంలో అన్ని వార్డులను కలుపుకొని రోడ్డు మ్యాప్ ను తయారు చేయాలని వారు సూచించారు. అట్టి కార్యక్రమంలో గత ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగాడుతూ ప్రజలకు వివరించాలని వారు సూచించారు. బిజెపి సొత్తు కాదని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని రాష్ట్రపతి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, అర్బన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య, సాగరం వెంకటస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు వస్తాది కృష్ణ, విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు కూరగాయల కొండయ్య, పులి రాంబాబు గౌడ్, తోటరాజు, పీర్ మమ్మద్, తూము మధు, స్వామి, ఎర్రం ఆగయ్య, నాగుల రాము గౌడ్, కొండ శేఖర్, అన్నారం శ్రీనివాస్, సల్మాన్ రెడ్డి, అంబటి చందు, అరుణ్ తేజ చారి, ఇన్నారం సాగర్, దూలం భూమేష్, గుర్రం తిరుపతి, లింగంపల్లి కిరణ్, అక్కనపల్లి నరేష్, కూతాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాబలం ప్రతినిధిఅదిలాబాద్**

జిల్లా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు , ROR pai సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.



## భర్త చూడడంలేదని మేడెక్కిన మహిళ


విశాఖపట్నం పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మధురవాడ వద్ద ఒక మహిళ మేడక్కి దూకేస్తానంటు హల్చల్ చేసింది. పీఎం పాలెంఎస్ఐ భాస్కర్ చాకచక్యంగా వ్యవహ రించి మహిళను కాపాడారు. భర్త సరిగ్గా చూడటం లేదనిమనస్థాపానికిగురైదూకడానికి ప్రయత్నిం చిందంటూపీఎంపాలెంఎస్సైభాస్కర్ వెల్లడిం చారు.


# సెర్ఫ్ అధ్వర్యంలో ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంచాలి

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

సెర్ఫ్ సీఈఓ డి. దివ్య

ఈ సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్ మరియు అదనపు కలెక్టర్ రాధికా గుప్తా,విజయేందర్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 27:**సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.

గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.

దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

3 నెలలు పింఛన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.

స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.

మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ సాంబశివరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, డి.ఈ.ఓ. విజయ కుమారి, ఎల్డిఎం శివప్రసాద్,మెప్మా పిడి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీల్ క్రికెట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై విచారణ జరిపించి వెంటనే చర్యలు తీసుకోవాలి




**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:**గురువారంనాడు ఉప్పల్ క్రికెట్ స్టేడియం దగ్గర ఆన్ లైన్ ఐపీల్ క్రికెట్ టికెట్ల వ్యవహారం పై పూర్తిగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ను వెంటనే రద్దు చేయాలి

క్రికెట్ ప్రేమికులను మోసం చేస్తున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్

సామాన్యుల కు అందుబాటులో లేనివిధంగా చేస్తున్న టికెట్ల విహారంలో పూర్తిగా విఫలం అయింది



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీని రద్దు చేయాలి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు

ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్

పూస శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి

మహేష్ అధికార ప్రతినిధి

గణేష్ శివసేన గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు పరశు రాం గౌడ్ శివ పృధ్వి అనిల్ విజయ్ రాజు మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాషాయ జెండాను ఉగాది పండుగ రోజున ప్రతి ఇంటి పై ఎగర వేద్దాం. బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు. ప్రతాప రామకృష్ణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ప్రతి ఇంటిపై కాషాయ జెండాలను ఎగరవేద్దామని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రజలు డిసెంబర్ 31వ తేదీ విడనాడాలని, హిందూ సాంప్రదాయమైన ఉగాదిని ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంగా జరుపుకొని, మన పిల్లలకు సమాజానికి తెలియజేసే విధంగా సాంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని, ఈ యొక్క ఉగాది రోజున ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఎగురవేసి ధర్మంపై మన యొక్క నిబద్ధతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు నరసయ్య, శెట్టిపల్లి రవి కిషోర్, రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్, రాజేందర్, కిష్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశం

**- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ కాశ్మీర్ టూ కన్యాకుమారి పాదయాత్ర.**

**- గాంధీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.**

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ రెండు నుండి జరిగే రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని






కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. గురువారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బీజేపీ నాయకులు పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించేలా మాట్లాడారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ రాజ్యాంగం కోసం బీ.ఆర్.అంబేద్కర్ కష్టపడ్డారని అలాంటి వారిని బీజేపీ విస్మరిస్తుందని అన్నారు.బీజేపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకవిధానాలను దేశమంతటా వివరించాలని వీధి వీధికి ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు.రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని దానికి రాహుల్ గాంధీ పాదయాత్ర నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న చెంతకు ఏప్రిల్ 3న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుల బృందం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఏప్రిల్ మూడవ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యుల బృందం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట ప్రవీణ్ వచ్చే నెల మూడవ తేదీన జిల్లాలోని వేములవాడకు సాయంత్రం 6 గంటలకు చేరుకుంటారు. మరుసటి రోజు అనగా ఏప్రిల్ 4వ తేదీన ఉదయం 6 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. ఉదయం 11 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టి కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎన్. లోకేష్ కుమార్.



**రాజన్న సిరిసిల్ల, ( ప్రజాబలం),** సెర్ఫ్ కింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి. ఎన్. లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డి.ఎన్. లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ డి దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డిఎన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాల చే ప్రారంభించాలని కలెక్టర్లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమశాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ఆ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినందుకు పౌర సరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించాలని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోదాములు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్లు నిర్మించేందుకు గల అవకాశం పరిశీలించాలని కలెక్టర్కు సూచించారు.

స్వశక్తి మహిళా సంఘాల చే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.

దివ్యాంగులకు యూ. డి. ఐ. డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. నూతన దరఖాస్తులలో రెన్యువల్సుకు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలన్నారు.

నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.

కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

మూడు నెలలు పింఛన్ తీసుకొని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టం నమోదు చేస్తుందన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55, వేల 262 మంది లబ్ధిదారులు వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోకపోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్డేట్ చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూలు యూనిఫామ్ కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలి కింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుంది అన్నారు.

స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్లు పూర్తిస్థాయిలో వినియోగించేల ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు యూనిఫాం కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెట్టి కోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలన్నారు.

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.

మహిళలు చేపట్టే పెట్రోల్ బంకులలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలం, క్యాంటీన్, చిన్నచిన్న హెూటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించిన చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామీణ సెల్ఫ్ ట్రేడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంకులను మహిళా సంఘాలకు కేటాయించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యులు సరియైన డాక్యుమెంట్లను పరిశీలించి సరియైన లబ్ధిదారులకు ఈ సహాయం అందిలా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంతమందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సాయం అంద చేయాలన్నారు..

ఈ సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, మెడికల్ సూపరిడెంట్ లక్ష్మీనారాయణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజిత, డి. సి. ఎస్. ఓ. వసంత లక్ష్మి, ఎల్.డి. ఎం. మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అనాధాశ్రమంలో సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్,గండి రంజిత్ కుమార్ గౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.




# నిర్మాత అరెస్టుకు డిమాండ్

### అందోల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా
### - పల్లె సంజీవయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలి
### - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 27( ప్రజాబలం)** అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల గోంగులుర్, గ్రామంలో అక్రమాలు దౌర్జన్యాలు దాడులు, చేస్తు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళి కృష్ణ,పై పీడియాక్టు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు, దళిత సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పల్లె సంజీవయ్య, కుటుంబ సభ్యులపై దాడిని నిరసిస్తూ అందోల్ జోగిపేట ఆర్డిఓ కార్యాలయం ముందు కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీవో పాండు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా అతిమేల మాణిక్, మాట్లాడుతూ, పుల్కల్ మండలంగోంగులుర్ గ్రామంలో సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ, ఆగడాలు ఎక్కువయ్యాయని, గత కొన్ని రోజులుగా గ్రామంలో భూములను లీజుకు తీసుకుంటూ, లీజు ఒప్పందం ముగిసిన తర్వాత కూడా, రైతులకు భూములు ఇవ్వకుండా, వారిపై దౌర్జన్యం చేస్తున్నాడని అన్నారు, భూములు నేను చెప్పిన ధరకే నాకే అమ్మాలని, ఒత్తిడి చేస్తున్నాడని వినకపోతే కిరాయి గుండాలతో బెదిరిస్తూ రైతులపై దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు, అధికారులు రాజకీయ అండదండలతో మురళి కృష్ణ, చెలరేగిపోతున్నాడని అన్నారు, వెంకట మురళీకృష్ణ భూమి పక్కనే, పల్లె సంజీవయ్య, భూమి కూడా ఉందని, వెంకట మురళీకృష్ణ పల్లె సంజీవయ్య, భూమి పై కన్నేసారని, ఎలాగైనా పల్లె సంజీవయ్య, భూమిని కబ్జా చేయాలనె దురుద్దేశంతో, పల్లె సంజీవయ్య, ఆయన కుమారుడిపై దౌర్జన్యంగా దాడులు చేసి, కాళ్లు చేతులు కట్టేసి, కిడ్నాప్ చేశారని, గ్రామంలో సినీ నిర్మాత వెంకట మురళీకృష్ణ, భయాందోళన వాతావరణం సృష్టిస్తున్నాడని వెంటనే మురళీకృష్ణ, పై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు, నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని అన్నారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ, వెంటనే స్పందించి, నిర్మాత వెంకట మురళీకృష్ణ, భూ అక్రమ రిజిస్ట్రేషన్లు దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరపాలని, బాధిత రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు...

# సుల్తాన్ పూర్ జేఎన్టీయూలో విద్యార్థులు ఆందోళన

### - ప్రధాన గేటు వద్ద బైఠాయింపు
### - ఫుడ్ లో క్వాలిటీ లేదు
### - ప్రిన్సిపాల్ కు చెప్పిన పట్టించుకోవడం లేదు
### - నామమాత్రంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 ( ప్రజాబలం )** చౌటకుర్ మండలం పరిధిలో గల సుల్తాన్పూర్ జేఎన్టీయూలో నాణ్యత గల భోజనం పెట్టడం లేదంటూ, జేఎన్టీయూ క్యాంపస్ విద్యార్థులు, ఆందోళనకు దిగారు, సోమవారం రాత్రి నుంచి జేఎన్టీయూ ప్రధాన గేటు వద్ద బైఠాయించారు, క్వాలిటీ భోజనం పెట్టడం లేదంటూ, మెస్ కాంట్రాక్టర్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, కొద్ది నెలలుగా క్యాంపస్ లో,మెస్ కాంట్రాక్టర్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం,వడ్డించడం లేదంటూ,ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయమై పలుమార్లు క్యాంపస్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లిన, సమస్య పరిష్కారం కాలేదని, ప్రిన్సిపల్ తీరుపై కూడా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, గతంలోనూ క్వాలిటీ ఫుడ్ పెట్టడం లేదంటూ, ధర్నాలు నిరసనలు ఆందోళనలు చేపట్టారు, దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కల్పించుకోవడంతో, ఫుడ్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు, క్యాంపస్ లో ఫుడ్ తనిఖీలు నిర్వహించి నోటీసులు కూడా జారీ చేశారు, కానీ ఇక్కడున్న సిబ్బంది తీరు మారకపోవడంతో, నామ మాత్రం తనిఖీలు చేసి వెళ్లిపోయారే తప్ప, తమ సమస్య పరిష్కారం కాలేదంటూ మండిపడ్డారు సరైన భోజనం లేక తమ చదువులపై దృష్టి పెట్టలేకపోతున్నామని అన్నారు, సిఐ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన విషయాన్ని తెలుసుకున్న జోగిపేట,సీఐ, అనిల్ కుమార్,సంఘటన స్థలానికి చేరుకుని , విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు సిఐ,హామీ ఇచ్చారు, దీంతో విద్యార్థులు ఆందోళన విరమించడంతో,వివాదం సద్దుమణిగింది...

# ఈద్గా కబ్రస్థాన్ లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా కబ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి కబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పరిశుద్య కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, కబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com